Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్ అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 170 | హైదరాబాద్ | గురువారం 14 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## పకడ్బందీగా పెద్దపులుల సంరక్షణ

### మంత్రి కొండా సురేఖ

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

రాష్ట్రంలో పెద్దపులుల సంరక్షణకు మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అటవీశాఖ నిర్ణయించింది. మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వుల 2026-27 వార్షిక కార్యాచరణ ప్రణాళికకు ఆమోదం లభించింది. అడవుల్లో నివసించే గిరిజనుల భాగస్వామ్యంతో ఎకో టూరిజం, ఉపాధి అవకాశాల కల్పనకు సంబంధించిన కార్యక్రమాలు నామినేషన్ విధానంలో చేపట్టాలని నిర్ణయించారు. టైగర్ రిజర్వ్ మీదుగా వెళ్లే వాహనాలపై టోల్ ఫీజులను సవరించాలని ప్రతిపాదించారు. జూ పార్కుల అభివృద్ధి, వన్యప్రాణుల సంరక్షణ లక్ష్యంగా 2026-27కి రూపొందించిన బడ్జెట్‌కు జూ పార్క్స్ అథారిటీ బుధవారం ఆమోదం తెలిపింది. సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి సురేఖ అధికారులతో చర్చించారు.

# బీఆర్ఎస్ పోరుబాట!

## జనంలో ఉండేలా యాక్షన్‌ప్లాన్.. పాదయాత్రలు, చైతన్య యాత్రలు

బహిరంగ సభలకంటే అవే బెటర్ అనే అభిప్రాయం

ముఖ్యనేతలకు దిశానిర్దేశనం చేసిన గులాబీ నేత

ఫాంహౌస్‌లో ఓ పూటంతా సమీక్ష

దిద్దుబాటు చర్యలు ప్రారంభించిన కేసీఆర్

**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీని పోరుబాట పట్టించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న పార్టీని గాడిలో పెట్టి, వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఇప్పటి నుంచే పార్టీని సన్నద్ధం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. పార్టీని మళ్లీ విజయతీరం చేర్చేందుకు జిల్లాల వారీగా అక్కడి స్థానిక సమస్యలు తెలుసుకుని పోరాటాలకు రూపకల్పన చేయాలని కేసీఆర్ సూచించారు. బాధ్యతను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌లపైనే ఉంచినట్లు తెలుస్తోంది.**



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఫాంహౌస్ నుంచి మళ్లీ ఫాంలోకి వచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీని పోరుబాట పట్టించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న పార్టీని గాడిలో పెట్టి, వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఇప్పటి నుంచే పార్టీని సన్నద్ధం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. జగిత్యాల సభ తర్వాత మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో మాట్లాడారు. ఆ తర్వాత వరంగల్‌లో రైతు సభ జరిగింది. తాజాగా మంగళవారం ఎర్రవెల్లిలోని తన ఫాంహౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్ ముఖ్యనేతలతో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఇతర ముఖ్యనేతలతో మాట్లాడిన ఆయన పార్టీని బలోపేతం చేయడం, సభ్యత్వనమోదు వంటి కీలక విషయాలపై చర్చించారు. జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభ తర్వాత భారీ బహిరంగ సభల ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ తొలుత భావించింది. అయితే, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు , ప్రజల నాడిని గమనించిన పార్టీ అధిష్టానం, బహిరంగ సభల కంటే జన చైతన్యయాత్రలు, పాదయాత్రల ద్వారా క్షేత్రస్థాయిలోకి వెళ్లడమే శ్రేయస్కరమని భావిస్తోంది. సభలు కేవలం కార్యకర్తల హడావుడికే పరిమితమవుతున్నాయని, యాత్రల ద్వారానే సామాన్య ప్రజలతో నేరుగా కనెక్ట్ అవ్వొచ్చనేది ఇప్పుడు వారి ఆలోచనగా కనిపిస్తోంది.

### కేటీఆర్, హరీష్‌లపైనే భారం

పార్టీని మళ్లీ విజయతీరం చేర్చేందుకు జిల్లాల వారీగా అక్కడి స్థానిక సమస్యలు తెలుసుకుని పోరాటాలకు రూపకల్పన చేయాలని కేసీఆర్ సూచించారు. ఇందుకోసం చేయబోయే కార్యక్రమాల బాధ్యతను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌లపైనే ఉంచినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమాల్లో కేసీఆర్ పూర్తిస్థాయిలో పాల్గొనే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. ఆయన కేవలం కీలకమైన

- మిగతా 2వ పేజీలో



## మోదీ కాన్వాయ్ 'తగ్గింపు'

గణనీయంగా తగ్గిన వాహనాల సంఖ్య

గుజరాత్, అస్సాం పర్యటనల్లో పరిమిత సంఖ్యలోనే..

మోదీ బాటలో నడుస్తున్న బీజేపీ ముఖ్యమంత్రులు

ఇంధన పొదుపుపై దృష్టి పెట్టాలని ప్రజలకు పిలుపు

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు బీజేపీ ముఖ్యమంత్రులు, నాయకులు పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇంధన వినియోగాన్ని తగ్గించుకోవాలని మోదీ ఇటీవల హైదరాబాద్ పర్యటనలో పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను గణనీయంగా తగ్గించారు. ఇటీవల దేశీయ పర్యటనల్లో ఈ మార్పు కనిపించింది. ఎస్పీజీ ప్రోటోకాల్

- మిగతా 2వ పేజీలో



## విజయ్ @144

తమిళనాట బలపరీక్షలో నెగ్గిన టీవీకే ప్రభుత్వం

అన్నాడీఎంకే నుంచే 25 మంది అనుకూల ఓటు

వ్యతిరేకించినవారు 22 మందే.. డీఎంకే వాకౌట్

చెన్నై: తమిళనాట అధికారపార్టీ టీవీకే.. బుధవారం అసెంబ్లీలో నిర్వహించిన బలపరీక్షలో నెగ్గింది. మ్యాజిక్ ఫిగర్ 118 కాగా.. 144 అనుకూల ఓట్లు సాధించింది. అన్నాడీఎంకేలోని ఈపీఎస్ వర్గం ఎమ్మెల్యేలు 22 మందే వ్యతిరేకించారు. ఐదుగురు తటస్థంగా ఓటు వేశారు. వారిలో నలుగురు పీఎంకే, ఒక భాజపా ఎమ్మెల్యే ఉన్నారు. ఎన్డీయేలోని ఏఎంఎంకే ఎమ్మెల్యే సైతం టీవీకేకు మద్దతుగా ఓటేశారు. ఓట్ల లెక్కింపు తర్వాత టీవీకే బలం

- మిగతా 2వ పేజీలో

## ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్లకు ఔటర్

- ఆదిలాబాద్, నాగోబా, బాసర, కడెం ప్రాజెక్టులను కలుపుతూ టూరిజం కారిడార్
- రాబోయే విమానాశ్రయాలను దృష్టిలో పెట్టుకుని రహదారుల నిర్మాణం
- మెగా గ్రోత్ కారిడార్‌పై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: రాష్ట్రంలోని ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్లకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని పురపాలక శాఖకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాబోయే విమానాశ్రయాలను దృష్టిలో పెట్టుకుని రహదారుల నిర్మాణం ఉండాలన్నారు. ఈ ప్రాంతాల్లో అవసరమైతే మురుగు నీటి శుద్ధి కేంద్రాలు డిజైన్ చేయాలని సూచించారు. మెగా గ్రోత్ కారిడార్‌పై హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీఐలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. "ఖర్చు తగ్గించుకోవడానికి ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టాలి. అద్దెకు తీసుకునే వాహనాలు కూడా విద్యుత్‌వే ఉండాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలి. ప్రతి చోటా పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి అయ్యేలా చూడాలి. అర్బన్ కేంద్రీకృత అభివృద్ధి ప్రణాళిక ఉండాలి. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. అర్బన్ ప్రణాళికలో మురుగు నీటి శుద్ధి కేంద్రాలు తప్పనిసరిగా ఉండాలి. మున్సిపాలిటీల్లో సోలార్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేయాలి. పట్టణాలు, నగరాల్లో రేడియేషన్ తగ్గించడానికి మల్టీ యుటిలిటీ టవర్లు ఏర్పాటు

- మిగతా 2వ పేజీలో



## హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ విస్తరణ

**ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను హైదరాబాద్‌లో మరింత విస్తరిస్తున్నట్లు ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) దారా ఖోస్రోషాహి తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన తొలి సెంటర్ ఇదేనని, ఇక్కడ 600 మంది ఇంజినీర్లు పని చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆయన ముందుకు వచ్చారు.**

హైదరాబాద్, మే 13 (ప్రజాతీర్పు)

రాష్ట్రంలో తమ సంస్థ కార్యకలాపాలను భవిష్యత్తులో మరింత విస్తరిస్తామని, దానికి ప్రభుత్వ సహకారం కావాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. బుధవారం సంస్థ అధికారులతో పాటు ఆయన సీఎంను కలిశారు. ప్రధాన నగరాల్లో పెరుగుతున్న పార్కింగ్ సమస్యపై దృష్టి పెట్టాలని, అవకాశం ఉంటే మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా సీఎం ఉబర్ ప్రతినిధులకు సూచించారు. మెట్రో స్టేషన్ల దగ్గర తగినంత పార్కింగ్ సౌకర్యం లేక అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈవీ ఛార్జింగ్ సెంటర్లతో పాటు పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరారు. ముఖ్యమంత్రి సూచనపై తప్పకుండా అధ్యయనం చేస్తామని ఉబర్ బృందం తెలిపింది. 30 వేల ఎకరాల్లో నిర్మించే

- మిగతా 2వ పేజీలో



## బంగారం, వెండి దిగుమతులపై సుంకాల పెంపు

6 నుంచి 15 శాతానికి పెంచిన కేంద్రం

అత్యధిక దిగుమతి బంగారంలో సెకండ్, వెండిలో ఫస్ట్ భారత్

న్యూఢిల్లీ, మే 13: పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో బంగారం, వెండి దిగుమతులపై సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో వీటిపై 10 శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీ, 5 శాతం అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్ విధించారు. ప్రపంచంలోనే అత్యధికంగా

- మిగతా 2వ పేజీలో



## నగరాన్ని వణికిస్తున్న నేపాలీ గ్యాంగ్‌లు

# మరో భారీ దోపిడీ

డాక్టర్ దంపతులు మత్తు మందు ఇచ్చి 60 తులాల బంగారం చోరీ

పని మనిషుల రూపంలో వచ్చి ఘాతుకాలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

నేపాల్ పని మనుషులు అంటేనే హైదరాబాద్ నగరవాసులు వణికిపోయే పరిస్థితి వచ్చింది. ఇంట్లో పనిమనుషుగా చేరి కొన్నాలకు ఆ ఇళ్లకే కన్నాలు వేస్తున్న ఈ గ్యాంగ్ ఓనర్ల గుండెల్లో గుబులు పెట్టిస్తుంది. ఇటీవల మాజీ ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసు మరువకముందే, మరోసారి నేపాలీ గ్యాంగ్ రెచ్చిపోయింది. పనిమనుషుల రూపంలో ఇంట్లో అడగుపెట్టిన ముఠా మాజీ ప్రొఫెసర్ దంపతులను బంధించి, ఇంట్లో ఉన్న నగలు, నగదు దోచుకెళ్లింది. ఈ ఘటన ఇప్పుడు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్

- మిగతా 2వ పేజీలో

# బీఆర్ఎస్ పోరుబాట!

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లో లేదా ముగింపు సభల్లో మాత్రమే హాజరయ్యే సూచనలు ఉన్నాయి. యాత్రలను నడిపించే బాధ్యత ప్రధానంగా కేటీఆర్ , హరీష్ రావుల భుజస్కంధాలపైనే పడనుంది. ఇటీవలే కేటీఆర్ తాను పాదయాత్రకు సిద్ధమనే సంకేతాలు ఇవ్వడం, పార్టీలో సరికొత్త జోష్ నింపింది.

**రోడెక్కితేనే..**

అధికార పార్టీపై ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ చేస్తున్న పోరాటం సరిపోవడం లేదు. కేవలం ప్రెస్ మీట్లు, విమర్శలకే పరిమితం అయితే ప్రజల నుంచి అంత సానుకూల స్పందన రావడం లేదనే భావన ఉంది. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, నిరుద్యోగం, రైతు రుణమాఫీ వంటి అంశాలపై తీవ్రస్థాయిలో పోరాటాలు చేయాలని పార్టీ భావిస్తోంది. కేవలం రాజకీయ విమర్శలు చేయడం వల్ల వచ్చే లాభం కంటే, ప్రజల తరపున రోడ్డెక్కి పోరాటం చేసినప్పుడే పడిపోతున్న పార్టీ గ్రాఫ్ మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని మాజీ సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.

**స్పష్టమైన రోడ్‌మ్యాప్**

వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ స్పష్టమైన రోడ్‌మ్యాప్ తయారు చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఇటీవల పార్టీ ముఖ్యనాయకులతో తరచూ సమావేశమవుతున్న మాజీ సీఎం కేసీఆర్ ఈ మేరకు వ్యూహాలకు పదునుపెడుతున్నట్లు తెలుస్తోంది. ప్రజల్లోకి వెళ్లే మార్గం స్పష్టంగా లేకపోతే, విపక్షంగా తన స్థానాన్ని మరింత కోల్పోయే ప్రమాదం ఉందని భావించి, దిద్దుబాటు చర్యలు ప్రారంభించినట్లు సమాచారం.

## ఖమ్మం, వరంగల్, కరీంనగర్
# కార్పొరేషన్లకు ఔటర్

(మొదటి పేజీ తరువాయి)

చేయాలి. ట్రాఫిక్ నియంత్రణపై ఏఐ వినియోగం కోసం నిపుణుల సలహాలు తీసుకోవాలి. శుద్ధి చేసిన మురుగు నీటిని భవన నిర్మాణాల్లో వాడేలా నిబంధన పెట్టాలి. వరంగల్ ఎయిర్‌పోర్టుకు కావాల్సిన నీటి అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలి. సింగరేణి పరిధిలో ఉన్న అన్ని పురపాలికలను ఒక యూనిట్‌గా చేయాలి. సీఎస్ఆర్ నిధులను సింగరేణి సంస్థ స్థానికంగానే ఖర్చు చేయాలి. నల్గొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్ ఉండాలి. ఆదిలాబాద్, నాగోబా, బాసర, కడెం ప్రాజెక్టులను కలుపుతూ టూరిజం కారిడార్‌ను ఏర్పాటు చేయాలి. కృష్ణా పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. పెద్ద పురపాలికలకు సమీపంలో రేడియల్ రోడ్లు ఉండేలా చూడాలి. వచ్చే 25 ఏళ్లకు సరిపోయేలా ఆకృతులు ఉండాలి. వరంగల్, కరీంనగర్, ఖమ్మం కారిడార్ భవిష్యత్ తెలంగాణకు కీలకం. ఎయిర్‌పోర్టు రాకతో ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతున్నాయి. ఆదిలాబాద్ విమానాశ్రయం రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోతోంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్మార్ట్ పోల్స్, ఎస్టీపీలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి అంశాలపై ప్రతి చోటా ఒకే విధమైన ప్రణాళికతో ముందుకు పోవాలి" అని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో సీఎంవో కార్యదర్శి మాణిక్‌రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరక్టర్ టీకే శ్రీదేవి, డైరెక్టర్ ఆఫ్ టౌన్, కంట్రీ ప్లానింగ్ దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ @144

108 కాగా, తిరుచ్చి తూర్పు స్థానానికి విజయ్ రాజీనామా చేశారు. తిరుపత్తూర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ సేతుపతి ఎన్నికపై అక్కడ ఒక్క ఓటుతేడాతో ఓడిన పెరియకరుప్పన్ మద్రాస్ హైకోర్టుకు వెళ్లగా.. సేతుపతి ఓటు వేయకూడదని కోర్టు చెప్పింది. హైకోర్టు ఉత్తర్వులపై స్టే కోసం ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లగా అసెంబ్లీలో ఓటింగ్ ముగిశాక అనుకూల ఉత్తర్వులు వచ్చాయి. స్పీకర్ జేసీడీ ప్రభాకర్ ఓటు వేయలేదు. ఇలా టీవీకేకు 3 ఓట్ల బలం తగ్గింది. బుధవారం బలపరీక్షలో 171 మంది ఎమ్మెల్యేలు పాల్గొనగా.. డీఎంకే, డీఎండీకే ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

**టీవీకేకు మద్దతుగా ఓటింగ్‌లో పాల్గొన్న షణ్ముగం వర్గ అన్నాడీఎంకే సభ్యులు**

లౌకికవాద ప్రభుత్వాన్ని తెస్తాం: విజయ్

బలపరీక్షలో టీవీకే గెలిచినట్లు స్పీకర్ ప్రభాకర్ ప్రకటించారు. అనంతరం సీఎం విజయ్ ప్రసంగిస్తూ.. తాము లౌకికవాద ప్రభుత్వాన్ని తెస్తామని స్పష్టత ఇచ్చారు. ఓటింగ్ విషయంలో బేరసారాలకు తావులేదని చెప్పారు. డీఎంకే పథకాల్ని కొనసాగిస్తామన్నారు.

పాలన ఇన్‌స్టా రీల్స్‌లో కాదు: ఉదయనిధి స్టాలిన్

వాకౌట్‌కు ముందు ప్రతిపక్షనేత ఉదయనిధి స్టాలిన్ మాట్లాడారు. టీవీకేకు బలం లేదని, తమ కూటమిలోని పార్టీల సాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలిగారని చెప్పారు. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో ప్రభుత్వాన్ని నడిపే బదులు, వాస్తవిక పాలన తేవాలని విజయ్‌కు సూచించారు.

అన్నాడీఎంకేలో మాటల యుద్ధం

టీవీకేకు షణ్ముగం వర్గం నుంచి 25మంది మద్దతు తెలపగా, ఈపీఎస్ వర్గంలోని 22మంది వ్యతిరేకించారు. తీర్మానంపై మాట్లాడేందుకు ఒక్కో పార్టీ నుంచి ఒకరికే అవకాశమివ్వాల్సి ఉండగా.. ఈపీఎస్, వేలుమణి ఇద్దరితో మాట్లాడించడంతో అసెంబ్లీలో పరస్పరం విమర్శించుకున్నారు.

మా నేత ఈపీఎస్ కాదు

తమ పక్షనేత ఈపీఎస్ కాదని, ఆయన ఫోర్జరీ సంతకంతో స్పీకర్‌కు ఇచ్చిన లేఖ చెల్లదని ఎమ్మెల్యే షణ్ముగం ఆరోపించారు. ఈపీఎస్ వర్గం జారీచేసిన విప్ చెల్లదన్నారు.

ఓటు వేసి ద్రోహం చేశారు

షణ్ముగం పక్షనేతలు పదవులకు ఆశపడుతున్నారని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఆరోపించారు. టీవీకేకు మద్దతుగా ఓటువేసిన వారు అన్నాడీఎంకేకు ద్రోహం చేశారన్నారు.

బేరసారాలు జరిగాయి: స్టాలిన్

అన్నాడీఎంకే మద్దతు కోసం బేరసారాలు జరిగాయని మాజీ సీఎం స్టాలిన్ విమర్శించారు. అన్నాడీఎంకే ఎమ్మెల్యేల్ని కొన్నారని, మొదట్లోనే ఇలా ఉంటే చివరికి ఎలా తయారవుతుందోనని ఆందోళన వ్యక్తంచేశారు. టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు డీఎంకే అడ్డుగా ఉండబోదని చెప్పేందుకే తమ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారన్నారు.

జ్యోతిష్కుడి నియామకం రద్దు

జ్యోతిష్కుడు రిక్కీ రాధన్ పండిట్ వట్రివేల్‌ను సీఎం విజయ్‌కి ఓఎస్డీగా నియమిస్తూ మంగళవారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. దీనిపై మిత్రపక్షాలు, ప్రతిపక్షాలన్నింటి నుంచి పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. బుధవారం అసెంబ్లీలో సైతం వీసీకే, డీఎండీకే వ్యతిరేకించాయి. దీంతో రిక్కీ నియామకాన్ని 24 గంటల్లోపే ప్రభుత్వం వెనక్కి తీసుకుంది.

## హైదరాబాద్‌లో
# ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విస్తరణ

ఫ్యూచర్ సిటీలో ప్రపంచస్థాయి 500 కంపెనీలను ఫ్యూచర్ సిటీకి ఆహ్వానిస్తున్నామని, ఇప్పటికే పలు సంస్థలు తమ కార్యకలాపాల కోసం ముందుకు వచ్చాయని సీఎం తెలిపారు. గత డిసెంబరులో ఇక్కడ నిర్వహించిన గ్లోబల్ సమిట్‌లో 100కు పైగా కంపెనీలు పాల్గొని పెట్టుబడులకు ముందుకు వచ్చాయని వివరించారు. ఈ సమావేశంలో ఉబెర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (సీబీఓ) మధు కన్నన్, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభుజీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

# మోదీ కాన్వాయ్ 'తగ్గింపు'

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారం అవసరమైన భద్రతా అంశాలను కొనసాగిస్తూనే వాహనాల తగ్గింపు జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ పర్యటన తర్వాత గుజరాత్, అస్సాం పర్యటనల్లో మోదీ వాహన శ్రేణిలో వాహనాలు తగ్గిపోయాయి. కాన్వాయ్‌ని 50 శాతానికి కుదించాలని, సాధ్యమైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాలను చేర్చాలని ప్రధానమంత్రి ఆదేశించినట్లు అధికారులు చెప్పారు. శిలాజ ఇంధనాలతో నడిచే కొత్త వాహనాలు కొనుగోలు చేయొద్దని సూచించినట్లు తెలిపారు. అయితే, కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను తగ్గించినప్పటికీ ప్రధాని భద్రత విషయంలో ఎలాంటి తగ్గింపు లేదని ఎస్పీజీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రధానమంత్రి పిలుపునకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. తనతోపాటు రాష్ట్ర మంత్రుల కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఇంధన వినియోగంలో తెలివిగా వ్యవహరించాలని ప్రజలను కోరారు. తన కాన్వాయ్ పరిమాణాన్ని కనిష్ట స్థాయికి తగ్గించుకుంటున్నట్లు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రకటించారు. మంత్రులు సైతం ఇదే బాటలో నడవాలని సూచించారు. ఇంధన పొదుపునకు ప్రాధాన్యం ఇవ్వాలని, వ్యక్తిగత వాహనాలను పక్కనపెట్టి, ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. వాహనాలతో ర్యాలీలు చేయొద్దన్నారు.

**బస్సులు, మెట్రో సేవలను ఉపయోగించుకోవాలి**

ఢిల్లీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఉపయోగించే అధికారిక వాహనాలపై ముఖ్యమంత్రి రేఖా గుప్తా పరిమితులు విధించారు. ప్రైవేట్ వాహనాలకు బదులుగా కార్‌పూలింగ్ విధానం పాటించాలని, బస్సులు, మెట్రో సేవలను ఎక్కువగా ఉపయోగించుకోవాలని ఢిల్లీ నగర ప్రజలను కోరారు. రాజస్తాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ కూడా తన కాన్వాయ్‌ని తగ్గించాలని, ముఖ్యంగా భద్రతాపరమైన అంశంలో అనవసరంగా వాహనాలను ఉపయోగించకూడదని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా అధికారులు, ప్రజాప్రతినిధులందరూ పొదుపు చర్యలపై వెంటనే దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అధికారిక పర్యటనల కోసం విమానాలను ఉపయోగించే ముందు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నుంచి ముందస్తుగా అనుమతి పొందాలని మహారాష్ట్ర ప్రభుత్వం మంత్రులకు సూచించింది. తాను ఇకపై హెలికాప్టర్లు, విమానాలకు బదులుగా రైళ్లు, రాష్ట్ర రవాణా సంస్థ బస్సులు, ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకుంటానని గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ వెల్లడించారు. ఇంధనాన్ని ఆదా చేయడానికి అధికారిక కాన్వాయ్ పరిమాణాన్ని తగ్గిస్తానని తెలిపారు. విదేశీ ప్రయాణాలను తగ్గించుకోవాలన్న ప్రధానమంత్రి విజ్ఞప్తి నేపథ్యంలో తన అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నట్లు గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్‌ఈ?ష సంఘ్వీ పేర్కొన్నారు. తాను ఉపయోగించే వాహనాల సంఖ్యను సగానికి తగ్గించుకున్నానని, అవసరమైనప్పుడు మాత్రమే అధికారిక పర్యటనలు చేపడతానని బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ చౌదరీ ప్రకటించారు. తన కాన్వాయ్ పరిమాణాన్ని తగ్గించానని, భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి పెడతానని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి తెలిపారు. హిమాచల్ గవర్నర్ కవిందర్ గుప్తా లోక్ భవన్‌ను ఇంధన పరిరక్షణ ప్రాంతంగా ప్రకటించారు. ఇంధన పొదుపు ఉద్యమానికి నాయకత్వం వహించాలని విశ్వవిద్యాలయాలకు విజ్ఞప్తి చేశారు.

# కాంటా వేయరు 'లోడ్ ఎత్తరు'!

- రాష్ట్రంలో పంటల కొనుగోళ్ల తీరుతో రైతుల ఇక్కట్లు
- లారీలు, హమాలీల కొరతతో చాలాచోట్ల ఎక్కడి ధాన్యం అక్కడే..
- ఎత్తిన ధాన్యం దించరు.. దించితే తరుగు, తాలు, తేమ పేరుతో కోతలు
- కొన్నిచోట్ల పేరుకే కేంద్రాలు..కొనుగోళ్లు సాగని వైనం
- లక్ష్యం 90 లక్షల మెట్రికల్ టన్నులు.. కొన్నది 30 లక్షల ఎల్ఎంటీలే!

హైదరాబాద్: రాష్ట్రంలో రైతుల ఆశలు అడియాసలవుతున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను సకాలంలో అమ్ముకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు తెరిచామని, భారీగా ధాన్యం సేకరిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలు గుప్పిస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందని రైతులు వాపోతున్నారు. ధాన్యం కొనుగోళ్లు మొదలై నెల దాటినా కొనుగోళ్లు ఊపందుకోవడం లేదని, కొన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా ధాన్యం తీసుకోవడం లేదని చెబుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లిన ధాన్యాన్ని కాంటా వేయడం, కాంటా వేసిన ధాన్యాన్ని లారీలకు ఎత్తడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రవాణా సౌకర్యం సరిగా లేదని, హమాలీల కొరత తీవ్రంగా ఉందని తెలుస్తోంది. రైతుల ఆందోళనకు తగినట్టుగానే రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డులు, పీఏసీఎస్‌లు ధాన్యం రాశులతో నిండిపోయి కన్పిస్తున్నాయి. అకాల వర్షాలు కురుస్తుండటంతో, తమ పంట ఎక్కడ తడిసి ముద్దవుతుందోనని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మంచిర్యాల, పెద్దపల్లి, మహబూబాబాద్ వంటి చాలా జిల్లాల్లో రాశులు పోసిన ధాన్యం తడిచిపోయిన ఘటనలు వెలుగు చూశాయి. ధాన్యం తడవకుండా తగిన సంఖ్యలో టార్పాలిన్‌లు సరఫరా చేయడంలో పౌరసరఫరాల సంస్థ విఫలమవుతోందనే విమర్శలు విన్పిస్తున్నాయి. మక్కలు, జొన్నల కొనుగోళ్ల పరిస్థితీ ఇదేనని రైతులు వాపోతున్నారు. ఈ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం 8,500 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, కొన్ని జిల్లాల్లోని మండలాల్లో పేరుకు కొనుగోలు కేంద్రాలే తప్ప, అక్కడ కొనుగోళ్లు సాగడం లేదు. ఇప్పటివరకు కేవలం 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారు. అంటే లక్ష్యంలో మూడో వంతు మాత్రమే పూర్తయ్యిందన్నమాట. జూన్ నెల సమీపిస్తుండటంతో ఖరీఫ్ పనులు మొదలయ్యే సమయం ఆసన్నమైనా, ఇంకా రబీ పంట కొనుగోళ్లే పూర్తి కాకపోవడం గమనార్హం. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పోసి 15 రోజులకు పైగా రైతులు నిరీక్షిస్తున్న పరిస్థితి చాలా జిల్లాల్లో ఉంది. మంగళవారంముఖ్యమంత్రి రేవంత్ొడ్డి రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆదేశాలు జారీ చేసినా.. క్షేత్రస్థాయిలో యంత్రాంగం ఇంకా కదిలిన దాఖలాలు కన్పించడం లేదు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటా వేయడమే ఒక ప్రహసనమైతే, వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడం మరో పెద్ద యుద్ధంలా మారింది. లారీలు రాక రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ఒకవేళ మిల్లుకు ధాన్యం చేరినా, అక్కడ మిల్లర్లు పెట్టే ఆంక్షలతో రైతులు బిక్క ముఖం వేస్తున్నారు. తరుగు, తాలు, తేమ శాతం పేరుతో యధావిధిగానే కోతలు విధిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్దపల్లి, నల్లగొండ, సిద్దిపేట, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో ఈ సమస్య అధికంగా ఉంది. కొనుగోలు కేంద్రాల్లో కాంటా వేయగానే రైతుతో లావాదేవీలు ముగియాల్సి ఉండగా, మిల్లులకు వెళ్లిన తరువాత తాలు, నల్లబడ్డ ధాన్యం పేరుతో తరుగు పేరిట నాలుగైదు కిలోల ధాన్యాన్ని తరుగుగా తీసే విధానం ఇంకా కొనసాగుతోందని పెద్దపల్లి జిల్లా జూలపల్లికి చెందిన మల్లయ్య అనే రైతు తెలిపారు. ధాన్యం ఎత్తుకోవడానికి, దించుకోవడానికి సవాలక్ష సాకులు చెబుతూ లారీలను రోజుల తరబడి నిలిపివేస్తున్నారని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. వరి రైతుల పరిస్థితి ఇలా ఉంటే, మొక్కజొన్న (మక్కలు) పండించిన రైతుల గోస వర్ణనాతీతం. రాష్ట్రంలో రబీలో పెరిగిన మక్కజొన్న సాగు నేపథ్యంలో ఈసారి సుమారు 15 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలు సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించి, ఆ బాధ్యతను మార్క్‌ఫెడ్‌కు అప్పగించింది. అయితే మక్కల కొనుగోళ్లలో మార్క్‌ఫెడ్ అపసోపాలు పడుతోంది. ఒక్కసారిగా భారీ ఎత్తున మార్కెట్‌కు వచ్చిన మక్కలను కొనుగోలు చేయలేక అధికారులు చేతులెత్తేస్తున్నారు. ఈ నేపథ్యంలో మొన్నటివరకు మార్క్‌ఫెడ్ ఎండీగా ఉన్న శ్రీనివాస్‌రెడ్డిని ఇటీవలే తప్పించిన ప్రభుత్వం ఐఏఎస్ అధికారి వికాస్‌రాజ్‌ను నియమించింది. అయితే కొన్ని జిల్లాల్లో పాతుకుపోయిన మార్క్‌ఫెడ్ మేనేజర్లు కొనుగోళ్లు చేయలేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆఫీసుల్లో కూర్చొని అవినీతి కార్యకలాపాలు సాగించేందుకు అలవాటు పడిన అధికారులు మక్కల కొనుగోళ్లు చేయలేకపోతున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. మక్కలు కొనడానికి కనీసం గోనె సంచులు సమకూర్చుకోలేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా చెబుతున్నారు. మార్క్‌ఫెడ్ అంచనాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 2.97 కోట్ల గన్నీ బ్యాగులు అవసరం కాగా, అతికష్టంమ్మీద 1.83 కోట్లు మాత్రమే సమకూర్చుకోగలిగారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు కేవలం 8.56 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించారు. చాలా చోట్ల సంచులు లేక కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులకు దిక్కుతోచడం లేదు. నాగర్‌కర్నూలు, ఖమ్మం, మహబూబాబాద్, సంగారెడ్డి, కొత్తగూడెం ప్రాంతాల్లో కొనుగోళ్ల కోసం రైతులు మార్కెట్ యార్డులు, పీఏసీఎస్‌లలో ఆందోళనలు చేసే పరిస్థితి నెలకొంది. తగిన సంఖ్యలో గోదాములు లేకపోవడం కూడా సమస్యగా మారింది.

# బంగారం, వెండి దిగుమతులపై సుంకాల పెంపు



బంగారాన్ని దిగుమతి చేసుకొనే రెండోదేశం భారత్, వెండి విషయంలో తొలిస్థానంలో ఉంటుంది. సుంకాలు పెంచడం తో దేశీయ కొనుగోళ్లు మరింత డీలాపడే అవకాశాలున్నాయని ఇండియా బులియన్ అండ్ జువెలరీ అసోసియేషన్ కార్యదర్శి సురేంద్ర మెహతా అభిప్రాయపడ్డారు. ఏటా 800 టన్నుల బంగారం వరకు వినియోగిస్తుంటే అందులో 90 శాతానికి పైగా దిగు మతి చేసుకుంటున్నాం. దీంతో విదేశీ మారక నిల్వల కొరత ఏర్పడుతుంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వ్యాఖ్యానించారు. స్విట్జర్లాండ్‌లో స్విస్ నేషన్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఇరాన్ యుద్ధం కారణంగా ముడిచ మురు సరఫరాకు ఆటంకం ఏర్పడితే, ఆ భారాన్ని ప్రభుత్వం వినియోగదారులపైకి బదిలీ చేసే అవకాశం ఉందన్నారు. ప్రభు త్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని, చ మురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరల ను నియంత్రిస్తున్నాయన్నారు. ఇది ఎంతకాలం సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. చమురు ధరలు పెరిగితే అది దేశ ఆర్థిక వ్యవస్థపై, వస్తు రవాణా ఖర్చులపై ప్రభావం చూపుతుందన్నారు.

## నగరాన్ని వణికిస్తున్న నేపాలీ గ్యాంగ్‌లు
# మరో భారీ దోపిడీ





(మొదటి పేజీ తరువాయి)

పరిధిలోని గల్ఫ్ ఎంక్లేవ్ కాలనీలో నివాసం ఉంటున్న డాక్టర్ విజయలక్ష్మి, మురళీమోహన్ దంపతుల ఇంట్లో ఈ దారుణం చోటుచేసుకుంది. ఇంట్లో పని కోసం ఇటీవల చేరిన ఇద్దరు నేపాలీ యువకులు తమ సహచరులతో కలిసి ఈ దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం, దంపతులకు ముందుగా మత్తు మందు ఇచ్చిన నిందితులు, అనంతరం వారి కాళ్లు చేతులు కట్టేసి ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను దోచుకెళ్లారు. సుమారు 60 తులాల బంగారం, రూ.30 వేల నగదు అపహరించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో మొత్తం ఏడుగురు సభ్యులతో కూడిన ముఠా పాల్గొన్నట్లు సమాచారం. ఇందులో ఇద్దరు నిందితులు కేవలం 13 రోజుల క్రితమే ఇంటి పనుల కోసం చేరినట్లు తెలిసింది. ఇంటి పరిస్థితులు, అలవాట్లు, భద్రతా వివరాలు గమనించిన తర్వాత పథకం ప్రకారం దోపిడీ చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే జవహర్‌నగర్ పోలీసులు, క్లూస్ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. కాలనీలోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నగర సరిహద్దుల వద్ద అలర్ట్ ప్రకటించినట్లు సమాచారం. ఇటీవల నగరంలో గృహ సహాయకుల పేరుతో జరిగే నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో, కొత్తగా పనిలో చేరే వ్యక్తుల పూర్తి వివరాలు, ఆధార్, ఫోన్ నంబర్లు, స్థానిక పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయాలని పోలీసులు సూచిస్తున్నారు. ఈ ఘటనతో గల్ఫ్ ఎంక్లేవ్ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. నగరంలో వరుసగా జరుగుతున్న ఇలాంటి ఘటనలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**చంపకండి అంటూ కాళ్లవేళ్ల పడితే..**

రిటైర్డ్ ప్రొఫెసర్ ఇంట్లో ముందుగా ఒక నేపాలీ జంట పనిమనుషులుగా చేరారు. ఇటీవల వారి బంధువుగా చెబుతూ మరో మహిళ కూడా ఆ ఇంట్లో చేరింది. సోమవారం రాత్రి సదరు మహిళ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటామని ప్రొఫెసర్‌ను అనుమతి కోరారు. వారిని నమ్మిన ప్రొఫెసర్ దంపతులు అందుకు అంగీకరించారు. ఇక ముందే చేసుకున్న ప్లాన్ ప్రకారం.. వేడుకల నెపంతో ఆ నేపాలీ ముఠా మరో ముగ్గురు వ్యక్తులను రహస్యంగా ఇంట్లోకి రప్పించింది. దంపతులు భోజనం చేస్తున్న సమయంలో ఒక్కసారిగా వారిపై దాడి చేసి వారిని బంధించింది. అయితే ఇంటి యజమానులు వారిని ఒదిలేయాలని వేడుకున్నారు. మీకు కావాల్సింది తీసుకెళ్లండి కానీ మమ్మల్ని మాత్రం చంపకండి అని బాధితులు ప్రాధేయపడటంతో వారికి మత్తు మందు ఇచ్చి ఓ రూమ్‌లో బంధించారు. అనంతరం ఈ గ్యాంగ్ ఇంట్లో ఉన్న 60 తులాల బంగారం, వెండి, 30 వేలు నగదు తీసుకొని అక్కడి నుంచి పారిపోయారు. ఇక మరుసటి రోజు మత్తు దిగిన తర్వాత బాధితులు కేకలు వేయడంతో గమనించిన స్థానికులు వచ్చి తలుపులు పగులగొట్టి వారిని రక్షించారు.



## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

### పలువురు మంత్రులను కోరిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మే 13:**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పలువురు మంత్రులను కోరారు. మంగళవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క గారినీ, మైనారిటీ సంక్షేమ, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి అజారుద్దీన్ గార్లను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై వారితో చర్చించారు. వేములవాడ నియోజకవర్గం పరిధిలోని మానాల మరిమడ్ల రోడ్డు నిర్మాణానికి మరిన్ని నిధులు కేటాయించాలని, మానాల ట్రైబల్ పాఠశాల పై సమావేశం ఏర్పాటు చేయాలని, పలు శంకుస్థాపనలకు రావాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని కోరారు. మైనార్టీల సంక్షేమం కోసం మరిన్ని నిధులు కేటాయించాలని మంత్రి అజారుద్దీన్ గారిని కోరారు. పలు పంచాయతీ రాజ్ రోడ్లకు, గ్రామల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని, మంత్రి సీతక్క గారిని కోరారు. మంత్రులు సానుకూలంగా స్పందించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు..



## బొప్పపూర్ గ్రామంలో ప్లాస్టిక్ వాడకం నిషేధం

**(సిరిసిల్ల స్టాపర్ ఎల్లారెడ్డిపేట ప్రజా తీర్పు ప్రతినిధి) మే 13**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పపూర్ గ్రామంలో ప్లాస్టిక్ వాడకం నిషేధంపై పాలకవర్గం సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. గ్రామంలో పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించినట్లు తీర్మానం చేశారు.గ్రామంలో జరిగే కార్యక్రమాలకు అయిన కుడా ప్లాస్టిక్ ప్లేట్లను, గ్లాసులను వాడకూడదు అని నిర్ణయించారు.గ్రామంలో జరిగే శుభాకార్యలకు గ్రామ పంచాయతీ తరుపున స్టీల్ ప్లేట్లను మరియు గ్లాసులను అందుబాటులో ఉంచుతాం అని సర్పంచ్ ఇల్లేందుల గీతాంజలి- శ్రీనివాస్ రెడ్డి లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి, మరియు కార్యదర్శి సంతోష్ వార్డు మెంబెర్స్ పాల్గొన్నారు.



## నిర్మల్ పోలీస్...మీ పోలీస్

- బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్
- హాజరైన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 13(ప్రజాతీర్పు ):**

బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు, గోవుల అక్రమ రవాణా నివారణ చర్యలపై రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ జిల్లా ఎస్పీలు, సిపిలు,ఉన్నతాధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అన్ని ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగించాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన రహదారులు మరియు అనుమానాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ధర్మపురి కోర్టుకు లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా న్యాయవాది జాజాల రమేష్

**(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు ఎండపల్లి), మే 13:**



జగిత్యాల జిల్లా ధర్మపురి లోని జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టుకు లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా నేరెళ్ల గ్రామానికి చెందిన న్యాయవాది జాజాల రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారంగా జగిత్యాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ ఢ సెషన్స్ జడ్జిలికమ్- జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్ పర్సన్ సి. రత్న పద్మావతి జాజాల రమేష్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కేసుల విషయంలో స్వయంగా న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక సామర్థ్యం లేని వారికి కోర్టు న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఉచిత న్యాయ సహాయం అవసరమైన అర్హులైన వారికి మాత్రమే లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ద్వారా న్యాయ సేవలు అందించబడతాయని తెలిపారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా నీట్ పేపర్ లీకేజీపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆగ్రహం

- ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా సయ్యద్ అహ్మద్
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి డిమాండ్

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 13**




దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షల్లో పదేపదే జరుగుతున్న పేపర్ లీకేజీలు దేశ విద్యా వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకినెడుతున్నాయని ఆమ్ఆద్మీ పార్టీ ఆందోళన వ్యక్తంచేస్తోంది.పేద,మధ్యతరగతి విద్యార్థులు ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఓర్చుకొని, సంవత్సరాల తరబడి కష్టపడి చదువుతుంటే.పాలకుల వైఫల్యాలు, కొందరి అవినీతి వల్ల వారి భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తోందని పార్టీ విమర్శించింది. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మరియు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ ఘటన విద్యార్థుల ఆశలపై జరిగిన దాడిగా అభివర్ణించారు.ఆయన మాట్లాడుతూ,నైతిక బాధ్యత వహించాలి.నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి. కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. బీజేపీ వైఫల్యం గతంలోనూ పలు పరీక్షల్లో పేపర్ లీకేజీలు జరిగినప్పటికీ,బీజేపీ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం.వల్లే ఈరోజు విద్యా మాఫియ రెచ్చిపోతోంది.ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే ఇలాంటి ఘటనలు పదేపదే వెలుగుచూడటం అనేక అనుమానాలకు తావిస్తోంది. సీబీఐ విచారణ జరగాలి.ఈ కుంభకోణం వెనుక ఉన్న అసలు సూత్రధారులను పట్టుకోవడానికి సీబీఐ చేత నిష్పక్ష పాతంగాపారదర్శకంగా విచారణజరిపించాలి.దోషులను కఠినంగా శిక్షించాలి వ్యవస్థలో మార్పు రావాలి పరీక్షా విధానంలో తక్షణమే సమూల సంస్కరణలు తీసుకురావాలి.అప్పుడే విద్యార్థులకు,తల్లిదండ్రులకు ఈ వ్యవస్థపై నమ్మకం కలుగుతుంది.విద్యార్థుల హక్కుల కోసం,పారదర్శక విద్యా వ్యవస్థ కోసం ఆమ్ ఆద్మీ పార్టీ నిరంతరం, పోరాడుతుందని,బాధితులకు న్యాయం జరిగే వరకు తమ ఉద్యమం ఆగదని సయ్యద్ హైదర్ హెచ్చరించారు.

## నీట్-2026 పేపర్ లీక్ దేశ విద్యా వ్యవస్థపై మచ్చ

- విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం
- ఎన్‌టీఏను వెంటనే రద్దు చేసి సీబీఐతో విచారణ జరపాలి
- సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్

**గోదావరిఖని, మే 13 (ప్రజాతీర్పు)**



దేశవ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్-2026 పరీక్ష పేపర్ లీకేజీ ఘటన దేశ విద్యా వ్యవస్థను కుదిపేసిందని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణలోనే 73 వేల మందికి పైగా విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. 'డిజిటల్ ఇండియా', 'పారదర్శక పాలన' అంటూ గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం, జాతీయ స్థాయి కీలక పరీక్షలను సైతం కాపాడలేకపోవడం దారుణమని విమర్శించారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడం కేవలం పరిపాలనా వైఫల్యం కాదని, దేశ పరీక్షా వ్యవస్థ పూర్తిగా మాఫియాల చేతుల్లోకి వెళ్లిపోయిందనేందుకు ఇది నిదర్శనమని ఆరోపించారు.రాజస్థాన్‌లోని సికర్ ప్రాంతం నుంచి లీక్ నెట్‌వర్క్ బయటపడిందని, వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా ప్రశ్నాపత్రాలు చక్కర్లు కొట్టాయని, పరీక్షకు ముందే అసలు ప్రశ్నలు బయటకు రావడం దేశ యువత భవిష్యత్తును అమ్ముకునే కుట్రగా ఆయన అభివర్ణించారు. కోట్ల రూపాయల కోచింగ్ మాఫియా, అవినీతి అధికారులు, రాజకీయ ఆశ్రయం కలిసిపోవడంతోనే ఈ దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.“పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదువుతుంటే, డబ్బున్నవారికి ముందుగానే ప్రశ్నాపత్రాలు చేరడం ఎంత దుర్మార్గం? ఇది విద్యార్థులపై జరుగుతున్న మోసం కాదు... వారి జీవితాలపై జరుగుతున్న దాడి” అని డా. నగేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.నీట్-2026 పేపర్ లీకేజీపై సిట్టింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో సీబీఐతో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లీకేజీకి పాల్పడిన మాఫియా, అధికారులు, మధ్యవర్తులు, సంబంధిత సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్షలను సక్రమంగా నిర్వహించడంలో విఫలమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను పూర్తిగా ప్రక్షాళన చేయాలని లేదా రద్దు చేయాలని సూచించారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాతీయ స్థాయి పరీక్షలకు పటిష్టమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, కోచింగ్ కార్పొరేట్ మాఫియాపై కేంద్ర ప్రభుత్వం కఠిన నియంత్రణలు విధించాలని అన్నారు.విద్యార్థుల మానసిక వేదన, ఆర్థిక నష్టానికి కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని, దేశ యువతకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డా. మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు.



## తెలంగాణ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ చైర్మన్‌గా చరణ్ కౌశిక్ యాదవ్ ప్రమాణ స్వీకారం

**కుత్బుల్లాపూర్ మే 13 (ప్రజా తీర్పు)**

ఈరోజు మాసబ్ ట్యాంక్ విజయనగర్ కాలనీలో గల కార్యాలయంలో తెలంగాణ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ చైర్మన్గా ఈరోజు పదవి బాధ్యతలు చేపట్టిన చరణ్ కౌశిక్ యాదవ్ కి కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలియపరచిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ అనంతరం వారు మాట్లాడుతూ ఈరోజు పదవి బాధ్యతలు చేపడుతున్న చరణ్ కౌశిక్ యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని అదేవిధంగా తనకి కేటాయించిన కార్పొరేషన్ అభివృద్ధికి పాటుపడాలని వారు ఆకాంక్షించారు.. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిమ్మీ దేవేందర్, షాకీర్, వేణు, సుజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేరుమీద అర్చనలు...రాజేష్

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) మే 13**



నెన్నెల్ మండలం గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తమ్మినవేని రాజేష్ కొండగట్టు అంజన్న పెద్ద జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామిని దర్శించుకొని తిరుగు ప్రయాణంలో శ్రీ పెంబట్ల దుబ్బ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మినవేణి రాజేష్ మరియు కొప్పుల ప్రవీణ్ అదే విధంగా ఫేమస్ యూట్యూబర్ డి జే గానం శ్రీ పెంబట్ల దుబ్బ రాజరాజేశ్వర స్వామి విశిష్టత గురించి అడిగి తెలుసుకుని ఆలయములో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి వారి పేరు మీద అర్చనలు అభిషేకములు చేపించిన గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మినవేని రాజేష్.

## టేకులపల్లి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ అంకిత్

- మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి..
- రవాణా, గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి
- మొక్కజొన్న కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయి పరిశీలన
- రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) మే 13**



టేకులపల్లి మండలంలో పర్యటించిన కలెక్టర్ టేకులపల్లి వ్యవసాయ కమిటీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని మొక్కజొన్న నిల్వలు, రవాణా సదుపాయాలు, హమాలీల అందుబాటు, గోదాముల పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో సుమారు 1,50,000 మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు సూర్యాపేట జిల్లా కోదాడ మార్కెట్ యార్డుకు మొక్కజొన్న తరలిస్తున్నట్లు వివరించారు.ప్రత్యామ్నాయ నిల్వల కోసం టేకులపల్లి ఉన్నత పాఠశాలలో తాత్కాలిక నిల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా పెట్రాశీచిలక గ్రామంలో సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు చెందిన రెండు గోదాములు ఉండగా, వాటికి 10 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్నట్లు వివరించారు. వెంటనే ఆ గోదాములను వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన అనుమతులు పొందాలని, తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో ప్రస్తుతం 148 మంది హమాలీలు అందుబాటులో ఉన్నారని అధికారులు తెలపగా, రవాణా కోసం తగినన్ని లారీలు ఏర్పాటు చేసి నిల్వల తరలింపును వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం బోడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో సుమారు 6 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. రవాణా ప్రక్రియపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్, గత మూడు రోజులుగా ట్రాక్టర్లతో కొనుగోలు కేంద్రం వద్ద వేచి ఉన్నామని రైతులు తెలియజేయగా, వెంటనే స్పందించి ట్రాక్టర్లలో ఉన్న మొక్కజొన్నను కొత్తగూడెం మార్కెట్ యార్డుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తగినన్ని గన్ని బ్యాగులు సరఫరా చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంటూ కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, రవాణా, గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి నరేందర్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, కొనుగోలు కేంద్రాల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దు

## జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 13.**



రాయికల్ పట్టణంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిజామాబాద్ ఎంపీ చేపట్టనున్న ధర్మదీక్షకు ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని కోరారు. చదువుల తల్లి స్థలం కోసం, నవోదయ పాఠశాల మరియు కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ముందుకు వచ్చి పాఠశాలలను మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా స్థలం కేటాయించకుండా జాప్యం చేస్తోందని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కుట్రలతో విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేపియాల్సిందిగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి అడిగిన వెంటనే వారు పిల్లల భవిష్యత్తు కోసం కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేపియడం జరిగింది. కానీ స్థలం కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పక్కనే ఉన్న కోరుట్ల నియోజకవర్గంలో ఇప్పటికే నవోదయ పాఠశాల ప్రారంభమై అడ్మిషన్లు కూడా కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. జగిత్యాలలో కూడా సమయానికి స్థలం కేటాయించి ఉంటే ఇప్పటికి పాఠశాల ప్రారంభమై విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక నాయకుల నిర్లక్ష్యం వల్ల రెండు సంవత్సరాలుగా విద్యార్థులు నష్టపోతున్నారని, వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. విద్యాభివృద్ధిలో కూడా రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ నెల 15వ తేదీ లోపు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించాలని గడువు ఇచ్చామని, ఆలోపు చర్యలు తీసుకోకపోతే జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్మదీక్షకు బీజేపీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయనున్నారని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గ ప్రజలు, రాయికల్ పట్టణం మరియు మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ భోగ శ్రావణి కోరారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి,రాయికల్ మండల్ అధ్యక్షులు ఆకుల మహేష్, రాయికల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెడ ధర్మపురి, 11వ వార్డ్ కౌన్సిలర్ పుర్రె శ్రీధర్‌రాజూ చైర్మన్ ముత్యం రెడ్డి,కునారపు భూమేష్, రవీందర్ రెడ్డి, వేముల రాము,తోపారపు సురేష్,పటేల్ రాము,సమల్ల సతీష్,సింగని సతీష్,విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# మండల సర్పంచులకు ఒక్కరోజు శిక్షణ శిబిరం ..

## సర్పంచులతో మండల విద్యాధికారి.

**(పగడాల రామారావు. ప్రజా తీర్పు గార్ల మండలంప్రతినిధి) మే 13**

గార్ల. స్థానిక మండల కేంద్రం లోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం.మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ప్రభుత్వ ఆదేశానుసారం మండల విద్యాధికారి మంకిడి వీరభద్రరావు ఒకరోజు శిక్షణ శిబిరంఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ సర్పంచులకు పంచాయతీ పాలన, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీపనులను పరిశీలించిన అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ భాస్కర్ రెడ్డి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) మే 13**



టేకులపల్లి :మండలం తొమ్మిదో మైలు తండా గ్రామ పంచాయతీ కోటల్లా గ్రామం నందు జరుగుతున్న ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న మంచినీళ్ల కుంట చెరువు పూడిక తీత పనిని ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ భాస్కర్ రెడ్డి శ్రీ వ రి శీ లి ం చ డ ం జరిగింది. మరియు ఏ పి డి చెరువు లో పని చేస్తున్న 115 మంది వేజ్ సీకర్ లతో మాట్లాడుతూ జరుగుతున్న పని ప్రదేశం వద్ద ఏర్పాటుచేసిన మంచినీరు, నీడ, ప్రథమ చికిత్స పెట్టే వంటి సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు మరియు రోజుకి రూ 307 /- రూపాయలు వేతనం పొందే విధంగా ప్రతి ఒక్కరూ కొలత ప్రకారం పనిచేయాలని, ప్రతి ఒక్కరు పనిముట్లు పని ప్రదేశం వద్ద కు తెచ్చుకొని పనిచేయాలని ఆదేశించినారు. విధిగా ప్రతి రోజూ 2 ఫోటోలు తప్పనిసరిగా దిగాలని తెలిపారు ఒకరి బదులుగా మరొకరు ఎట్టి పరిస్థితుల్లో హాజరు కావద్దని తప్పు జరిగినట్లు తెలిస్తే సంబంధిత మేట్ల పై తగు చర్యలు తీసుకుంటామని ఆదేశించినారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయి సిబ్బంది మరియు సాంకేతిక సహాయకులు ప్రతి నిత్యం పనులు పరివేక్షిస్తూ వేజ్ సీకర్ లకు మార్కింగ్, ఇ కె వై సి చేయాలని ఆదేశించారు. మరియు తొమ్మిదో మైల్ గ్రామ పంచాయతీ నందు ఏర్పాటు చేసిన నర్సరీను పరిశీలించారు.మరియు కార్యదర్శి నర్సరీ సరిగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ పీడీ తో డి ఆర్ డి ఏ అధికారి రాజు అదనపు కార్యక్రమ అధికారి, ఇ జి స్ కాళంగి శ్రీనివాస్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఎం తిరుపతి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ కుమారి, టి ఏ సురేష్, ఎఫ్ ఏ భద్రం, మేట్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాదుల శ్రీనివాస్ కి.. కామ్రేడ్ భూక్య హరి లేఖ

**(పగడాలరామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) మే 13**



గార్ల. సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్న ట్లు. బుధవారం భూక్యహరి. సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాదుల శ్రీనివాస్ కిలేఖరాశారు. సిపిఎం మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు, పూర్తి కాలం కార్యకర్త, టీజీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ భూక్య హరి లేఖ సారాంశము ఏమనగా. నేను గత 2016 డిసెంబర్ నుండి గార్ల మండల పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా పనిచేయుటకు మండల పార్టీ ఆహ్వానంతో ఎస్ఎఫ్ఐ కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించి సిపిఎం పార్టీ ఉన్న అభిమానంతో గార్ల మండలంలో పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడే పార్టీగా అనుకోని సిపిఎం పార్టీలోకి వచ్చాను. కానీ సిపిఎం పార్టీ సిద్ధాంతం, పాలసీ, నిర్మాణం ఆచరించకుండా కొంతమంది నాయకుల వ్యక్తిగత నిర్ణయాలు పార్టీలో ఆచరించడం ఒక్కవ్యక్తి నిర్ణయాన్ని పార్టీ నిర్ణయంగా భావించటం ఆ విషయాన్ని జిల్లా పార్టీకి పదే పదే చెప్పినప్పటికీ పార్టీ నాయకత్వం ఉదాసీన వైఖరి ఆలంబించడం మూలాన తీవ్ర మనస్థాపానికి గురై సిపిఎం పార్టీ ప్రజా సంఘాల ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను.




# ఆపదలో ఆపద్బాంధవుడిగా రక్తదానం చేసిన యువకుడు నవీన్

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 13**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణ ప్రాంతంలోని నేతాజీ నగర్ చెందిన నవీన్ ప్రజల అభ్యున్నతికి,ఆపదలో ఉన్నవారికి ధైర్యంగా నిలిచి,తన సేవశక్తిని లోక కళ్యాణానికి ధారపోస్తున్న మహోన్నతుడు.ఒక పక్క హాస్పిటల్ విధులు నిర్వహిస్తూనే మరోపక్క ఇబ్బందులలో ఉన్న వ్యక్తులకు సమయాన్నిబట్టి సహకరించటం,వారిని ఆదుకోవటం సహాయ సహకారాలు,అందిస్తున్నాడు.సాటి మనిషిని స్వార్థం లేకుండాఆదుకుంటాడు.ఈరోజుఅత్యవసరంగా,మహారాష్ట్ర ధర్మాబాద్ ఆనంద్ హాస్పిటల్ లో సరస్వతి అనే పేసెంట్ కు ాంరక్తం కావాలి అని అనగానే వెంటనే స్పందించి వెళ్ళి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు. రక్తదానం చేసిన నవీన్ కు ఆ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 13(ప్రజాతీర్పు ):**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టిఆర్ మినీ స్టేడియంలో విద్యావరోత్సవాల్లో భాగంగా దివ్యాంగా విద్యార్థులకు బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం దివ్యాంగులకు ఉపకరణాలను, కిట్లను పంపిణీ చేశారు. త్వరలో దివ్యాంగుల కోసం పెద్ద ఎత్తున క్యాంప్ ఏర్పాటు చేసేదిశగా కృషి చేస్తానని తెలిపారు. అలాగే దివ్యాంగ పిల్లల పోషణ లో తల్లి తల్లిదండ్రుల పాత్ర గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, స్థానిక కౌన్సిలర్ గంజి రాజు, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, నారాయణ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు జింక సూరి, శ్రీరామోజీ నరేష్, అర్జున్, శశాంక్, సాత్విక్, తో పాటు పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**(పగడాల రామారావు. ప్రజా తీర్పు బయ్యారం మండలం ప్రతినిధి)మే 13**

బయ్యారం. ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ,బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సహకారంతో మహబూబాబాద్ స్థానికమండల పరిధి కాచనపల్లి గ్రామపంచాయతీ రామన్నపేట గ్రామానికి చెందిన పర్షిక ఈశ్వరమ్మ గారికి 40000 వేల రూపాయలు సీఎం రిలీఫ్ చెక్కును అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కాచనపల్లి పర్షిక రాజు బానోత్ రాంబాబు బొమ్మల పాండు రాజు ఎస్.కె యూసఫ్ మాట్లాడుతూ ఆర్థిక పరమైన ఇబ్బందులతో గురవుతున్న ప్రతి పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పర్షిక రాజు ,బొమ్మల పాండురాజు, బానోత్ రాంబాబు ,ఎస్ యూసఫ్ ,కొట్టం శ్రీరాములు ,ఏప గౌరయ్య ,అల్లెం రామ్ ,సురబాక శ్రీకాంత్, గ్రామ పెద్దలు ముఖ్య నాయకులు ఎమ్మెల్యే గారికి కాంగ్రెస్ ప్రభుత్వనికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో అన్నదాత అరిగోస

- పంటకొనుగోలు లో జాప్యం
- రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేయలి
- మార్కెట్ యార్డ్ ను పరిశీలించిన బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 13(ప్రజాతీర్పు ):**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అరిగోసలు పడుతున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి అన్నదాతలు బలవుతున్నారని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డును బుధవారం పరిశీలించారు. మార్కెట్ యార్డ్ లో ఎక్కడికక్కడ కుప్పలు గా పడి ఉన్న మొక్కజొన్న ను చూసి అధికారులను నిలదీశారు. కొనుగోలుకు సంబంధించి ప్రక్రియ ను అధికారులు వేగవంతం చేయాలని సూచించారు. రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొక్కజొన్న పంట పూర్తి స్థాయిలో కొనుగోలు కాక రైతులు ఇబ్బంది పడుతున్నారని,మరో వైపు వరి ధాన్యం కోతకు వచ్చి కల్లాలకు వస్తుంది, అకాల వర్షాలు సంభవిస్తాయని ఒక వైపు రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వెంటనే ప్రభుత్వం రైతులకు గన్ని బ్యాగ్ లు, లారీ ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించి ఏర్పాట్లను వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల రైతు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# పశువులను రోడ్డుపై వదులుతే కఠిన చర్యలు తప్పవు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే13**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల ప్రజలకు పోలీస్ శాఖ నుండి ముఖ్య సూచనలు ఇటీవలి కాలంలో యజమానులు లేకుండా రాత్రి పూట బయట సంచరిస్తున్న ఆవులు, ఎద్దులు, బర్రెల వంటి పశువుల వల్ల రోడ్ యాక్సిడెంట్స్ సమస్యలు పెరిగిపోవడం వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది.దీనివల్ల యజమానులు అప్రమత్తంగా ఉండవలసిందిగా గొల్లపెల్లి పోలీసులు సూచిస్తున్నారు. పశువుల యజమానులు తమ ఆవులు, ఎద్దులు, బర్రెలను రాత్రి సమయంలో తప్పనిసరిగా తమ ఇళ్ల వద్ద లేదా భద్రమైన ప్రదేశాల్లో కట్టివేసుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రివేళ బయట రోడ్లపై లేదా ఖాళీ ప్రదేశాల్లో వదిలివేయరాదు.

# ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి

- కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు లేకుండా చర్యలు
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 13(ష్ఠ?జాతీర్పు ):**



మొక్కజొన్న, వరి ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆయన ధాన్యం గోదాములకు తరలింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతశీ చేయాలనీ ఆదేశించారు. ఇప్పటికే టోల్ ప్లాజాలు, చెక్‌పోస్టుల వద్ద ఖాళీ లారీలను గుర్తించి ధాన్యం తరలింపునకు వినియోగిస్తున్నామని తెలిపారు. అవసరానికి అనుగుణంగా మరిన్ని లారీలుసమకూర్చుకోవాలని సూచించారు. లారీలు సమకూర్చే ప్రాంతాలు, అన్‌లోడింగ్ కేంద్రాల వద్ద రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ తదితర శాఖల సిబ్బందిని షిఫ్ట్‌ల వారీగా నియమించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం సంచులు నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే స్థానిక కూలీలను హమాలీలుగా నియమించుకోవాలని తెలిపారు. 25 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో అన్‌లోడింగ్ పాయింట్లు ఉన్న కేంద్రాల నుంచి ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ గోదాములతో పాటు ప్రైవేట్ గోదాములు, రైతు వేదికలు తదితర ప్రాంతాల్లో కూడా ధాన్యం నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వరి, మొక్కజొన్న ధాన్యం తరలింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేందుకు పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. చెక్‌పోస్టులు, టోల్‌ప్లాజాలు, ఇతర తనిఖీ కేంద్రాల్లో తగిన పోలీసు సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. రైతుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఎస్పీ శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారులు, మేనేజర్లు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేష్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నేనేం పాపం చేశాను.. నన్నెందుకు బద్నాం చేస్తున్నారు...

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 13.**

జగిత్యాలలో కేంద్ర విద్యాలయ స్థల విషయంలో ఎంపి అరవింద్ బద్నామ్ చేయడం సరికాదు అని జగిత్యాల శాసన సభ్యుడు డాక్టర్ సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగిత్యాలలో నిరసన దీక్ష పేరుతో ఎంపీ అరవింద్ రాజకీయం చేయడం తగదు ఎమ్మెల్యేగా స్థల విషయంలో మీరు నన్ను దోషి గా నిలబెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న.. కేంద్ర విద్యాలయ స్థల విషయంలో సంబంధిత మంత్రులను, సీఎం ను పలుమార్లు కలిశాను. కేంద్ర విద్యాలయం స్థల విషయంలో ఎంపీ అరవింద్ నన్ను ఎందుకు దోషి గా చూపే ప్రయత్నం చేస్తున్నారు. 10 ఏండ్లు ఎంపీగా ఉండి జగిత్యాల నియోజకవర్గంలో ఏ ఒక్క బ్రిడ్జి కూడా నిర్మాణం చేయలేదు ఇంటిగ్రేటెడ్ స్కూల్ రాష్ట్ర ప్రభుత్వం నిధులు అడిగినా కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వడం లేదు కేంద్ర విద్యాలయ స్థల విషయంలో మంత్రి ఉత్తమ్ ను పలుమార్లు కలిసి విన్నవించాను తారకరామ నగర్ లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేస్తాం అన్నాడు. ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమిడ్ల వాణి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, పి సి సి కార్యదర్శి బండ శంకర్, న్యాయవాది దామోదర్ రావు తదితరులు ఉన్నారు.



## గోపాలరావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బైంసా ప్రజా పాలన వారోత్సవాలు

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు బైంసా) మే 13**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన 99 రోజుల్లో భాగంగా ఉన్నత విద్యాశాఖ నిర్వహిస్తున్న విద్య వారోత్సవాల సందర్భంగా, ఈరోజు మూడవ రోజులో భాగంగా ఉచిత వైద్య సేవలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది.దీనికి కళాశాల సిపిడిసి ప్రెసిడెంట్ డాక్టర్ నగేష్,వివిధ ఆరోగ్య సమస్యలతో ఉన్న పేషంట్లను పరిశీలించి ఉచిత మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీ కరోల్ల బుచ్చయ్య గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్య వారోత్సవాలను, నిర్వహించడమే కాకుండా రోజుకు ఒక కార్యక్రమంలో భాగంగా ఎన్నో విజయవంతమైన,కార్యక్రమాలను నిర్వహిస్తూ ఈరోజు ఉచిత మందుల పంపిణీ చేయడమే కాకుండా మరియు సి.ఎస్.ఆర్ ఫండ్స్ కలెక్టింగ్ చేయడంలో భాగంగా హెచ్డిఎఫ్సి బైంసా శాఖ వారిని సంప్రదించి కళాశాలకు, అవసరాన్నిమిత్తమైన వివిధ సేవలను వారికి తెలియజేసి రాబోయే కాలంలో వారు తమ పరిధిలో గల సేవలను కళాశాలకు,ఉపయోగిస్తామని వాగ్దానం చేయించడం జరిగింది.అలాగే కళాశాలలో వివిధ సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో చైతన్యపరిచి వారిలో కళాత్మక పరిరక్షణ గుర్తించివారికీ,బహుమతులను అందించడం జరిగిందని వారు పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రఘునాథ్,డాక్టర్ యు.రవి కుమార్,డాక్టర్ శంకర్ కార్యక్రమ సమన్వయ కర్తలు ఆరే రాజు,డాక్టర్ ఓం ప్రకాష్,డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ కల్పన,డాక్టర్ నహీదా మరియు సురేందర్, దివ్య ,అబ్దుల్లా,రాజయ్య, కిషన్,ముత్యం, శ్రీను సాయినాథ్ ,శైలజ,శ్రీలత మోహన్ తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ

**(వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) మే 13**



మెదక్ జిల్లా యందు గిరిజన విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులకు తెలియజేయునది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామంతపూర్ లో 2026 - 27 విద్యా సంవత్సరంలో 1వ తరగతి తరగతి ఇశీగ్లీష్ మీడియంలో 6 గురికి (బాలురు3, బాలికలు3) విద్యార్థిని విద్యార్థుల ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరడమైనది.విద్యార్థిని విద్యార్థులు తేది :01-06-2019 నుండి 31-05-2020 లోపు జన్మించిన వారై ఉండవలెను. ఆసక్తి గల వారు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారము నింపి రెండు ఫోటో లతో పాటు సంబందిత తహసిల్దార్ చే దృవీకరించబడిన మీ సేవ నుండి పొందిన కులము , 01-04-2026 ర్వాత తీసుకున్న ఆదాయము, నివాస దృవీకరణ సర్టిఫికేట్ ,విద్యార్థి పుట్టిన తేది ధ్రువీకరణ పత్రముతో పాటు తల్లి తండ్రుల యొక్క సంవత్సర ఆదాయము గ్రామ పరిదిలో రూ.1,50,000/- పట్టణ పరిదిలో రూ.2,00,000/- మించి ఉండరాదు. ఒరిజినల్ దృవీకరణ పత్రములు తపరచవలయును. దరఖాస్తులను ఫారములు ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, 2వ అంతస్తు, రూమ్ నెం. ఎస్ 17 లో గల జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, మెదక్ జిల్లా నుండి కార్యాలయపు పని వేళలో ఉచితంగా పొందగల దరఖాస్తులను తేది:-18-05-2026 సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికా ర్యాలయములో స్వీకరించబడును. అదే విదంగా తేది :22-05-2026 రోజున ఉదయం 11:00 గంటల ల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల తల్లి తండ్రుల సమక్షములో ఎంపిక కమిటి ఆధ్వర్యంలో డ్రా తీసి ఎంపిక చేయబడును. కావున ఈ అవకాశామును విద్యార్థిని విద్యార్థ తండ్రులు సద్వినియోగం చేసుకోగలరని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ బుధవారం తెలిపారు.

## ఇందుర్తి లో సినిమా ముహూర్తం షాట్

### క్లాప్ కొట్టి ప్రారంభించిన ఎస్సై పృధ్విధర్ గౌడ్

**చిగురుమామిడి మే 13 ప్రజా తీర్పు**

వెలుగు క్రియేషన్ వారి బ్యానర్‌లో నిర్మించనున్న సినిమాకు చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలోని ఎల్లమ్మ తల్లి గుడి ఆవరణంలో ముహూర్తపు షాట్‌ను ముఖ్య అతిథిగాఎస్సై పృధ్విధర్ గౌడ్ హాజరై క్లాప్ కొట్టి బుధవారం ప్రారంభించారు. అంతకుముందు ఎల్లమ్మ తల్లికి సినిమా డైరెక్టర్ రిషి, నిర్మాతలు,హీరో భరత్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఆకుల వెంకటేష్ , ప్రత్యేక పూజలు నిర్వహించారు.సినిమా డైరెక్టర్ రిషి మాట్లాడుతూ.... ఇందుర్తి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి గుడి ఆవరణంలో సినిమా ముహూర్తం ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సినిమా దైవభక్తి, మరియు వ్యవసాయ భూములకు సంబంధించిన సినిమాని, ఇందుర్తి గ్రామ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరిస్తామని, బలగం సినిమా తరహాలోనే ఉంటుందని, ప్రేక్షకులకు ఎంతగానో ఈ సినిమా నచ్చుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్, పాల్గొన్నారు.

# సాధించాలనే పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తాం





- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్థాప రిపోర్టర్) మే 13**

ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో టామ్ కామ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, టామ్ కామ్ సంస్థ మేనేజర్ అనిల్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ సరైన విద్య, నైపుణ్యత కలిగిన వారికి విదేశాలలో మంచి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విదేశాలలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని, సరైన అర్హత కలిగిన వారికి ఆయా దేశాల భాష నేర్పించి ఉపాధి కల్పించడంలో టామ్ కామ్ సంస్థ మంచి పని చేస్తుందని తెలిపారు. జర్మనీ, జపాన్, ఇజ్రాయిల్ దేశాలతో పాటు గ్రీస్, యూరోప్ వంటి దేశాలలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, నైపుణ్యత, అనుభవం కలిగిన వారి కొరకు ఆయా దేశాలు సంప్రదిస్తున్నాయని తెలిపారు. అర్హత, నైపుణ్యత గల వారికి ఆయా దేశాలలో వారానికి 35 గంటల పని ఉంటుందని, దాదాపు 2 లక్షల రూపాయల వరకు వేతనం వస్తుందని తెలిపారు. ఈ క్రమంలో యువతకు ఉపాధి కల్పించడంలో మందమర్రి ప్రాంతంలో శిక్షణ కేంద్రం ప్రారంభించడం సంతోషంగా ఉందని, జూన్ 10వ తేదీ నుండి ఉదయం 4 గంటలు, సాయంత్రం 4 గంటలు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నర్సింగ్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్ వంటి అనేక రంగాలలో నైపుణ్యత గల అభ్యర్థుల కోసం అవకాశాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం టామ్ కామ్ సంస్థకు 90 కోట్ల రూపాయలు అందించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మందమర్రి నుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తరువాత బ్యాచ్ కు ఆదర్శంగా మారాలని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు వెళ్లాలని, చిత్తశుద్ధితో పనిచేసి డబ్బులు సంపాదించుకోవాలని, మనతో పాటు మరింత మందికి అభివృద్ధి చెందే అవకాశం కల్పించి చేయూత అందించాలని తెలిపారు. మనం కష్టపడి సంపాదించి ఖర్చు పెడితే గౌరవం ఉంటుందని, మన కుటుంబాన్ని సక్రమంగా చూసుకోవచ్చని తెలిపారు. పారిశ్రామిక శిక్షణా సంస్థ, సింగరేణి సంస్థల ద్వారా అనేక మంది శిక్షణ పొంది, అప్రెంటిస్ పూర్తి చేసి అనుభవం పొందుతున్నారని, ఏకాగ్రతతో విదేశీ భాషను నేర్చుకొని విదేశాలలో పనిచేసే అవకాశం సంపాదించుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో విదేశాలలో ఉన్న అవసరాలకు అనుగుణంగా అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని, యువత తమ వివరాలను నమోదు చేసుకొని శిక్షణ పొందాలని తెలిపారు. ఈ క్రమంలో విదేశాలలో పనిచేస్తున్న మన దేశ పౌరులతో మాట్లాడినప్పుడు తాను చేసే పనికి, వచ్చే జీతానికి సంతోషంగా ఉందని, తమ కుటుంబాన్ని సంతోషంగా చూసుకుంటున్నామని తెలిపినట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆలోచనతో ముందుకు వెళ్లాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విదేశాలలో ఉద్యోగ భద్రతతో కూడిన ఉపాధి కల్పించడం జరుగుతుందని, ఆయా దేశాలలో సాంఘిక భద్రత, కార్మిక చట్టాల ద్వారా కార్మికులకు సంతృప్తికరమైన ఉపాధి లభిస్తుందని తెలిపారు. వారానికి 35 గంటల పని ఉంటుందని, నిబంధనల ప్రకారం నైపుణ్యత, అనుభవం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆయా దేశాలకు సంబంధించి అర్హత గల అభ్యర్థులు ఆ దేశాల భాష నేర్చుకోవాలని, సాంకేతిక నైపుణ్యత అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. శిక్షణ పొందేందుకు వేరే ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా స్థానిక యువతకు మందమర్రి మండలంలో అందుబాటులో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 13**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, నమ్నూర్, రాపల్లి లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములలో నిల్వ చేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈసారి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లక్షెట్టిపేటలో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపుదాడి

- ఆరుగురు జూదరులతో పాటు లాడ్జి యజమానిపై కేసు నమోదు
- రూ.1.20 లక్షల నగదు,సెల్‌ఫోన్లు స్వాధీనం

**(వి,వెంకటేష్,ప్రజా తీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 13**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ పరిధి లక్షెట్టిపేట పట్టణంలోని బాలాజీ లాడ్జిలో మంగళవారం రాత్రి పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో సీఐ రమణమూర్తి, ఆధ్వర్యంలో ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది లాడ్జిపై సోదాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.నిందితుల వద్ద నుండి నగదు,మొబైల్ ఫోన్లు మరియు ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురు నిందితులతో పాటు లాడ్జి యజమానిపై కూడా కేసు నమోదు చేశారు. పట్టుబడిన నిందితుల వద్ద నుండి 52 పేకముక్కలు (ప్లేయింగ్ కార్డ్స్), రూ.1,20,770/- నగదు,ఒక స్కూటీ (టూ19 ఎ 5838), ఆరు సెల్‌ఫోన్లు, నాలుగు బెడ్లు మరియు ఒక కూలర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

**పట్టుబడిన వారూ**

1. మసాలా సతీష్ 2. రాందేని తిరుపతి 3. హెచ్.వి. హేమంత్ కుమార్
4. ఎలేశ్వర్ సమ్మయ్య 5. మోపర్తి హనుమంతరావు 6. సయ్యద్ అబ్బాస్
7. నల్మాస్ మణిదీప్. లు ఉన్నారు

# ప్రభుత్వం వెంటనే మక్కలు కొనుగోలు చేయాలి





- మక్క రైతుల సమస్యలపై మార్కెట్‌లోనే గర్జించిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట మే 13 ప్రజాతీర్పు**

జమ్మికుంట పత్తి మార్కెట్‌లోని మార్క్‌ఫెడ్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. మార్కెట్ యార్డులో వేలాది మక్కల బస్తాలు పేరుకుపోవడం, కొనుగోళ్లలో తీవ్ర జాప్యం, అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మక్కా రైతులు తమ పంటను అమ్ముకోలేక రోజుల తరబడి మార్కెట్‌లోనే పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో సుమారు 40 వేల మక్కల బస్తాలు పేరుకుపోయి ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "రెండు రోజుల్లో ఈ మక్కల బస్తాలను తరలించకపోతే మార్కెట్ యార్డులోనే రైతులతో కలిసి పడుకుంటా... రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోను" అంటూ తీవ్ర హెచ్చరిక చేశారు.రైతుల నుంచి మక్కలను తరలించేందుకు కొందరు డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు రావడం దురదృష్టకరమని పేర్కొన్న ఎమ్మెల్యే, ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హమాలీల కొరతతో లోడింగ్, అన్‌లోడింగ్ పనులు పూర్తిగా దెబ్బతిన్నాయని మార్కెట్ సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు ఇబ్బందులు పడకుండా అదనపు హమాలీలను ఏర్పాటు చేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని అన్నారు. అనంతరం మార్కెట్ పాలక వర్గం, ఆర్డీఓ, మార్క్‌ఫెడ్ డి ఎం అధికారులు, సిబ్బంది రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలపై సమీక్షించారు. కొనుగోళ్ల ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. మక్కల తరలింపులో జాప్యం జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎమ్మెల్యే, రైతు కష్టానికి సరైన గౌరవం దక్కేలా పోరాడుతానని హామీ ఇచ్చారు.

# మొక్క జొన్న బుట్టలతో కేదార్ నాథ్ ఆలయ నమూనా నిర్మాణం





- బేయర్ కంపెనీ వినూత్న ప్రదర్శన
- ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 13**

భైంసా మండలం లోని మాటేగాం గ్రామ సమీపంలో బేయర్ కంపెనీ మొక్క జొన్నబుట్టలతో కేదార్ నాథ్, నమూనా ఆలయాన్ని నిర్మించి,వారం రోజులపాటు భక్తుల సందర్శన కోసం ఉంచారు.బుధవారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హాజరై ఆలయంలో పూజలు నిర్వహించారు. కంపెనీ వారు వినూత్న రీతిలో ప్రదర్శన చేపట్టడం అభినందనీ యమన్నారు. మరింత నూతన వంగడాలను కంపెనీలు సృష్టించిఅధిక దిగుబడి సాధించేలా పాటుపడాలని సూచించారు. కంపెనీ ప్రతినిధులు,రైతులకు అవగాహన కల్పించి,రైతు లాభం పొందేలా చూడాలన్నారు.బేయర్ కంపెనీ డి కోల్డ్ మొక్కజొన్న 9217 రకం బాగుందన్నారు. కాలానికి అనుగుణంగా పంటలను వేస్తూరైతులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నమూనా ఆలయాన్ని సందర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యేకి స్వాగతించి, శాలువాతో సన్మానించారు.అదేవిధంగా ఈ సందర్శన క్షేత్రాన్ని చూడడానికి పెద్ద మొత్తంలో ప్రజలు తరలివస్తున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలరైతులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పద్మశాలి పంక్షన్ హాల్ లో డబుల్ బెడ్ రూమ్ లక్కీడ్రా లో పాల్గొన్న చైర్ పర్సన్ స్వాతి రమేష్ బాబు

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) మే 13**



బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి ఫంక్షన్ హాల్ లో బెల్లంపల్లి మున్సిపాలిటీలోని అర్హులైన నిరుపేదలకు లక్కీ డ్రా ద్వారా నిర్వహించిన డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్న బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి దావ స్వాతి రమేష్ బాబు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ లక్కీ డ్రా ద్వారా లబ్ధి పొందిన వారికీ ముందుగా శుభాకాంక్షలు.. ఈరోజు అర్హులై ఉండి డబుల్ బెడ్ రూమ్ రాని వారు ఎలాంటి నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు . రేవంత్ రెడ్డి వారు, అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ళు పథకం ద్వారా నిరుపేదలకు ఇండ్లు ఇస్తున్నారు.. కాబట్టి అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించడం జరుగుతుందన్నారు..డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు తహసిల్దార్, పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది లబ్దిదారుల ఆధ్వర్యంలో పూర్తి పారదర్శకంగా జరుగిందన్నారు... డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కొంతమంది కావాల్సికొని రాజకీయ లబ్ధి కోసం గొడవ సృష్టించేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కొరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులను ఇబ్బంది పెట్టే విధంగా బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు ప్రయత్నించిన తీరు సిగ్గుచేటు అన్నారు..డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఎవరైనా ఇప్పటికే దళారులను నమ్మి డబ్బులు ఇచ్చి ఉంటే వెంటనే వారి వద్ద నుంచి మీ డబ్బులు వసూలు చేసుకోండి... ఎవరైనా దళారులు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడితే మా ద్రుష్టికి తీసుకువస్తే సహాయం అందిస్తామని పేర్కొన్నారు.

## పుట్టపాకలో బేగంపేట సర్పంచ్ మంథన చంటి ఎంగేజ్‌మెంట్ ఘనంగా

**మంథని, మే 13 (ప్రజాతీర్పు)**



మంథని మండలంలోని పుట్టపాక గ్రామంలో బేగంపేట సర్పంచ్ మంథన చంటి ఎంగేజ్‌మెంట్ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని సందడిగా మార్చారు. అతిథులను కుటుంబ సభ్యులు ఆత్మీయంగా స్వాగతించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముందుగా తాజా మాజీ ఎంపిటిసి మారగోని కరుణ-కుమారస్వామి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



# తెలంగాణకు పై కేంద్రం వివక్ష చూపుతోంది

### పెద్దపల్లి గెస్ట్ హౌస్‌లో ఎంపీ వంశీ ప్రెస్ మీట్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 13**

తెలంగాణకు పై కేంద్రం వివక్ష చూపుతోంది.బీహార్,యుపికి అత్యధిక నిధులు ఇస్తుంటే తెలంగాణకు రావాల్సిన నిధుల్లో కోత పెడుతున్నారు. అత్యధిక టాక్సీలు మన తెలంగాణ నుంచే కేంద్ర ప్రభుత్వానికి వెళుతుంటే రాష్ట్రానికి మాత్రం ఇస్తున్న నిధుల్లో అన్యాయం జరుగుతుంది. డి లిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి వ్యతిరేకించాం. తెలంగాణకు రావాల్సిన సెమీ కండక్టర్ ఆంధ్రకు తరలించారు. మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో రేపిస్టులకు విడుదలైన ఖైదీలకు టికెట్లు ఇచ్చి బిజెపి ప్రభుత్వం గెలిపించుకుంది. రామగుండం యూరియా ఉత్పత్తిలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. యూరియా కొరత సృష్టిస్తున్నారు. మంచిర్యాల జిల్లాకు సంబంధించిన దాన్యం కొనుగోలులో పెద్దపల్లి కలెక్టర్ వివక్ష చూపిస్తున్నారు. అత్యధికంగా దళితుల రైతులు ఉన్నారని చిన్న చూపా?రైతులకు ద్రోహం చేస్తున్నారు. పెద్దపల్లి పార్లమెంటు ప్రజల కోసం బరాబర్ ప్రశ్నిస్తా... అధికారంలో ఉన్న లేకున్నా ఎంతకైనా సిద్ధమే అధికారులు,రాజకీయాలు చేయొద్దు.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలి.పనిచేయని అధికారుల అంతు చూస్తా. పెద్దపల్లి జిల్లాకు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీ గోదాంలు ఉన్న 2.50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే దింపుకున్నారు. మిగతా మంచిర్యాల నిర్మల్ జిల్లాలకు కేటాయించిన దాన్యం తీసుకోవడంలో పెద్దపల్లి కలెక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారు. రైతుల గోసా మీకు పట్టదా... రైతులను చంపాలని చూస్తున్నారా? అందుకే రైతుల పక్షాన ప్రశ్నిద్దామని నేను ఇక్కడికి రావడం జరిగింది. అమెరికా నుంచే భారత్ నడుస్తుంది.వాషింగ్టన్ డిసీ నుంచి ఆదేశాలు వస్తేనే మోడీ పని చేస్తున్నారు.ట్రంప్ చెప్తేనే మోదీ కూర్చోమంటే కూర్చుంటున్నాడు లెమన్టలేస్తున్నాడు అన్నట్లుగా ఉంది. బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ విషయంలో ట్విట్టర్ టిల్లు కేటీఆర్ లేనిపోని రాజకీయాలు చేస్తున్నాడు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో కేటీఆర్ హీరోయిన్స్ తో గడిపి ఎంజాయ్ చేశాడు. హీరోయిన్ల కాపురాలు కూల్చాడు. బండి భగీరథ్ విషయంలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది.



## పలు వివాహవేడుకలకు హాజరైన ధర్మపురి మాజీ ఎం పి పి.జడ్ పి టి సి బాదినేని రాజేందర్

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే13**

జగిత్యాల జిల్లా బుగ్గారాం మండలం వెల్గొండ గ్రామం వాసి పాదం సత్తన్న.భాగ్యలక్ష్మి కుమారుడు చంద్రశేఖర్. భవాని వివాహం గొల్లపల్లి శ్రీవేంకటేశ్వర గార్డెన్ లో జరుగగా హాజరై వధూవరులను ఆశీర్వధించి ధర్మపురి మండలం అమ్మ గార్డెన్ లో జరిగిన దమ్మన్నపేట గ్రామ వాసి పులిశెట్టి మల్లయ్య. సతవ్వ కుమారుడు శ్రీకాంత్. లత వివాహనికి హాజరై నూతన దంపతులకు ఆశీస్సులు అందించి అనంతరం జైన గ్రామం లోని మురిమడుగు భూలక్ష్మి. గంగారాం కుమార్తె విజయలక్ష్మి. పవన్ వివాహ వేడుకలో పాల్గొని చిరకాలం పిల్లాపాపలతో సంతోషం గా జీవించాలి అని నూతన జంటని ఆశీర్వదిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. అయన వెంట జగిత్యాల జిల్లా ప్రజా సంఘాల అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి. గ్రామీణ వైద్యులు అశోక్.సుధాకర్. సామ్రాట్ ప్రజా ప్రతినిధులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు.తన అభిమానులు తదితరులు ఉన్నారు.



## జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, మే 13 ప్రజాతీర్పు**

జమ్మికుంట పట్టణ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఏర్పాటు చేసిన నూతన కార్యాలయం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. పట్టణంలోని 23వ వార్డు, పాత వ్యవసాయ మార్కెట్ సమీపంలోని పద్మశాలి భవనం పక్కన ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం పట్టణ నడిబొడ్డున కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. మున్సిపల్ అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ, ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ప్రారంభోత్సవం సందర్భంగా జమ్మికుంట ఆస్థాన వేద పండితులు బ్రహ్మశ్రీ మండలేముల కపర్ది శర్మ వేద మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, చైర్మన్ దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్లు కోలుగురి సురేష్, పొనగంటి రాము, చుంచు రమాదేవి, మైస రవి, ఒగ్గు రమేష్, బండ శ్రీనివాస్, పి ఏ సి ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, శ్రీనివాస్ తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ధర్మపురికేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 13**

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ కేంద్రంలోని స్థానిక హనుమాన్‌వాడలో మరియు బుద్దేశ్‌పల్లె గ్రామంలోని కడారి గంగాధర్ గారి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆయా కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతోందని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు మరియు అభిమానులు పాల్గొన్నారు.



## రజక వాడ ఉస్మాన్ పుర వడ్ల వాడలో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**మంథని, మే 13 (ప్రజాతీర్పు)**

మంథని మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు రజక వాడ, ఉస్మాన్ పుర, వడ్ల వాడ ప్రాంతాల్లో చాలా కాలంగా కొనసాగుతున్న మంచినీటి కుళాయిల పైప్‌లైన్ సమస్యలను పరిష్కరించే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమం మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రాంతాల్లో పైప్‌లైన్ సమస్యల కారణంగా ప్రజలకు సరైన విధంగా మంచినీరు అందక ఇబ్బందులు ఎదురవుతుండగా, వార్డు ప్రజలు ఈ విషయాన్ని పాలక వర్గం దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించారు. తక్షణమే కుళాయిల పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టి, కుళాయిల ద్వారా ప్రజలకు సమృద్ధిగా మంచినీరు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దీంతో స్థానిక ప్రజలకు తాగునీటి సమస్యకు ఉపశమనం లభించింది. మంచినీటి సమస్యను పరిష్కరించినందుకు వార్డు ప్రజలు చైర్మన్‌తో పాటు మున్సిపల్ పాలక వర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో రోజూ విద్యా వారోత్సవాలు

- డిగ్రీలో మంచి మార్కులు సాధించిన మెరిట్ విద్యార్థులకు సన్మానం
- ప్రజా ప్రతినిధులకు డిగ్రీ కొత్త కోర్సులపై అవగాహన
- 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా కార్యక్రమాలు
- ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 13**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు అయిన బుధవారం ఉదయం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో మెరిట్ విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ప్రిన్సిపాల్ మరియు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థుల సమక్షంలో డిగ్రీలో మంచి మార్కులు సాధించిన మెరిట్ విద్యార్థులకు సన్మానం చేశారు. భవిష్యత్తులో వారు మంచి స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

### డిగ్రీ కొత్త కోర్సులపై ప్రజాప్రతినిధులకు అవగాహన

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ద్వారా అందిస్తున్న బిఏ హానర్స్ మరియు ఏఈడిపి వంటి కొత్త కోర్సుల గురించి ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో అధ్యాపకులు బెల్లంపల్లి పట్టణంలోని ఆర్ఆర్ఆర్ కన్వెన్షన్ హాలుకు వెళ్లి ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని సర్పంచులు మరియు బెల్లంపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లకు అక్కడ కరపత్రాలు అందజేశారు. పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, సూపరింటెండెంట్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతుల సమస్యలపై ఎంపీ వంశీకృష్ణ ఆరా

### పెద్దపల్లి మార్కెట్ కొనుగోలు కేంద్రం సందర్శన

**పెద్దపల్లి ప్రతినిధి, మే 13 ( ప్రజాతీర్పు)**

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీ గడ్డం వంశీకృష్ణ సందర్శించి రైతుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం విధానం, కొనుగోలు ప్రక్రియ, నిల్వ సౌకర్యాలపై రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఎంపీ, ధాన్యం విక్రయ సమయంలో ఆలస్యం, తూకాలలో పారదర్శకత లేకపోవడం, సరిపడా మౌలిక సదుపాయాల కొరత వంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా మార్కెటింగ్ అధికారితో మాట్లాడి రైతుల సమస్యలపై నిర్లక్ష్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. మార్కెట్ యార్డులో అవసరమైన సదుపాయాలను తక్షణమే ఏర్పాటు చేయాలని, ధాన్యం తూకం ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులు ఎక్కువసేపు నిరీక్షించకుండా వేగవంతమైన కొనుగోలు ప్రక్రియ అమలు చేయాలని ఆదేశించారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎంపీ ఆదేశించారు. రైతులకు న్యాయం జరగడం తన ప్రాధాన్యత అని ఈ సందర్భంగా గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.



## ప్రజా పాలన ప్రగతి నివేదిక అవగాహనా సదస్సులో పాల్గొన్న రేచపల్లి సర్పంచ్ బాస మహేష్

**సారంగాపూర్ ప్రతినిధి, మే13 (ప్రజా తీర్పు )**

జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రజా పాలన -- ప్రగతి నివేదిక అవగాహనా సదస్సు కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన సర్పంచ్‌లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రేచపల్లి గ్రామ సర్పంచ్ బాస మహేష్ పాల్గొని ప్రజా పాలన కార్యక్రమాల అమలు, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. ఈ అవగాహనా సదస్సులో ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామ స్థాయి అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం, స్థానిక సంస్థల బాధ్యతలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు సర్పంచ్‌లు, కౌన్సిలర్లకు వివరించారు.



## ఇందిరమ్మ గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్


**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 13**

జగిత్యాల జిల్లా మండలం పోరండ్ల గ్రామానికి చెందిన పోతుగంటి లక్ష్మీ శ్రీనివాస్ ల ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఈ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, సర్పంచ్ నక్క హరీశ్, ఉప సర్పంచ్ ముద్దం మల్లేశం, నాయకులు నాగిరెడ్డి గంగారెడ్డి, ఆరే రవి,లక్కడి రంజిత్,పొగళ్ల మధు,రేవంత్ రెడ్డి, నక్క సుమన్ పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- గర్భిణీలు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ.
- వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి.
- జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ జిల్లా కలెక్టర్.

**జమ్మికుంట మే 13 ప్రజాతీర్పు**



ప్రభుత్వాసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు, ఒపీ, ఐపి తదితర రిజిస్టర్లను పరిశీలించారు. వైద్య సిబ్బంది వివరాలు, ఖాళీల సంఖ్య, చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య రోజువారి ఐపి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, డ్రెస్సింగ్ రూమ్, మహిళా, పురుషుల వార్డులు పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మానవీయత చూపాలని అన్నారు. వారికి మెరుగైన వైద్య సేవ ఆడించాలని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గర్భిణీలు క్రమం తప్పకుండా టీకాలు తీసుకునేలా చూడాలని, సాధారణ ప్రసవాలకు వారిని మానసికంగా సంసిద్ధం చేయాలని అన్నారు. ఆస్పత్రిలో ఉన్న అన్ని సౌకర్యాలు, వసతులను వినియోగించాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది వివరాలు ఇవ్వాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బందికి అవసరమైన రక్షణ కవచాలు అందించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు ఉండాలని తెలిపారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ వెంకటరెడ్డి, మెడికల్ ఆఫీసర్ సంపత్ రెడ్డి ఉన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన బండి సాయి భగీరథ్ ను అరెస్టు చేయాలి

- క్యాబినెట్ నుండి మంత్రి బండి సంజయ్ ను బర్త్ రఫ్ చేయాలి
- పట్టణ చౌరస్తాలో ఆందోళన చేపట్టిన గులాబీ నేతలు
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి

**గోదావరిఖని మే 13 (ప్రజా తీర్పు)**




మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన ఉన్మాది బండి సాయి భగీరథ్ ను వెంటనే పోలీసులు అరెస్టు చేసి కటకటాలకు పంపించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గోదావరిఖని పట్టణ చౌరస్తా వద్ద గులాబీ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. సాయి భగీరథ్ చిత్ర పటానికి చెప్పుల దండ వేసి చెప్పులతో కొట్టారు. అలాగే కేంద్రమంత్రి బండి సంజయ్ చిత్రపటం పై షేమ్ షేమ్ అంటూ గీతలు గీశారు. ఈ సందర్భంగా పోలీసులకు పార్టీ శ్రేణులకు మధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి బండి సాయి భగీరథ్ చేస్తున్న అకృత్యాలను బండి సంజయ్ తన పదవిని ఉపయోగించుకొని కాపాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా అదే బాలిక కుటుంబం పై హాని ట్రాప్ ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రధానమంత్రి కి సీఎం రేవంత్ రెడ్డి లొంగిపోయాడని, దీంతో సాయి భగీరథ్ ను సిట్ విచారణ పేరుతో బెయిల్ కు ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నారని పేర్కొన్నారు. కేసును తారుమారు చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. భగీరథకు అరెస్టు చేసి రాష్ట్రంలో ఉన్న మహిళలకు భరోసా కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మెంబర్ తస్లీమా భాను, పర్స స్వాతి, జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, బూర్ల వంశీకృష్ణ, బొట్ల పోచం, కృష్ణస్వామి, కొండ సురేష్, పోయిల రవి, ఉదయ్, శైలజ, కుమారి, రజిత, ఇంద్ర, భాగ్యలక్ష్మి సరోజన ధరణి అనసూయ అశ్విని ఉన్నారు



## బోడుప్పల్‌లో ఘనంగా “మేమే మండి” నూతన ప్రారంభోత్సవం.

**బోడుప్పల్, మే 13 ( ప్రజాతీర్పు )**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ ప్రాంతంలో “మేమే మండి” నూతనంగా ప్రారంభమై స్థానికంగా ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడగా, ప్రాంతీయ ప్రజలు, వ్యాపార వర్గాలు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున హాజరై వేడుకను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై, రిబ్బన్ కట్ చేసి మండి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, బోడుప్పల్ ప్రాంతంలో వ్యాపార రంగం అభివృద్ధి చెందడం ఆనందకరమని తెలిపారు. “మేమే మండి” వంటి వ్యాపార సంస్థలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. బోడుప్పల్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణంగా మారుతుండటంతో ఇలాంటి నూతన వ్యాపార ప్రారంభాలు మరింత ప్రోత్సాహం పొందాల్సిన అవసరం ఉందని సూచించారు. స్థానిక వ్యాపారులను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండి యజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఏర్పాట్లు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ముతోజు శ్రీకాంత్, వల్లపు అనిల్, తిప్పారం రవిరాజు వంటి నిర్వాహకులు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. అలాగే ఈ వేడుకలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ మేయర్ శ్యామల బుచ్చిరెడ్డి, మంద సంజీవరెడ్డి, కొత్త లక్ష్మీ రవి గౌడ్ తదితరులు హాజరై, మండి యజమాన్యాన్ని అభినందించారు. మొత్తంగా ఈ ప్రారంభోత్సవం బోడుప్పల్ ప్రాంతంలో ఒక ప్రత్యేకమైన వేడుకగా నిలిచింది. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కొత్తగా ప్రారంభమైన “మేమే మండి” విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## ముంపు ఏరియాలో పండిన వరిపంటను కొనుగోలు చేయాలి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 13**

ముంపుకు గురై ఎఫ్టిఎల్ కు దూరంగా ఖాళీగా ఉన్న భూములలో ఒక సీజన్ వ్యవసాయం చేసుకుంటూ పండించిన వరి పంటను అధికారులు కొనుగోలు చేసేలా సహకరించాలని రామక్రిష్ణకాలనీ గ్రామ భాధిత రైతులు బుధవారం తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఎల్ఎండి రిజర్వాయర్ పరిధిలో ముంపుకు గురైన వారి స్వంత భూములలో సుమారు 70 మందికి పైగా రైతులు గత 25 ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటూ తద్వారా వచ్చిన పంటలను అమ్ముకుంటూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని,ఇలా పండించిన వరి ధాన్యాన్ని స్థానిక కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయడం లేదని వారి వెంట వచ్చిన బీజేపీ నాయకులు, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి తహసీల్దార్ కు వివరించారు. వ్యవసాయం తప్ప వేరే పనులు అలవాటు లేని సదరు రైతులు ఇలాంటి భూములలో పండిస్తున్న పంటలను మానవతా దృక్పథం తో ఆలోచించి కొనుగోలు చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు.

## బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

- డా. మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్
- పోక్సో కేసులో నిష్పక్షపాత విచారణ జరపాలి
- సమత సైనిక్ దళ్ హెచ్చరిక

**పెద్దపల్లి ప్రతినిధి, మే 13: (ప్రజాతీర్పు)**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథపై నమోదైన పోక్సో కేసులో పోలీసులు తక్షణమే స్పందించి నిందితుడిని అరెస్టు చేయాలని సమత సైనిక్ దళ్ (ఞాణ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 8న నమోదైన ఈ కేసు వివరాలను ప్రస్తావిస్తూ, మైనర్ బాలికపై అఘాయిత్యం జరిగినట్లు వచ్చిన ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని పేర్కొన్నారు. కేసు నమోదై రోజులు గడుస్తున్నా నిందితుడిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. చట్టం ముందు అందరూ సమానమేనని, పదవులు ఉన్నంత మాత్రాన నిందితులను కాపాడే ప్రయత్నం చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా బండి సాయి భగీరథపై పలు ఆరోపణలు వచ్చాయని, విద్యాసంస్థల్లో తోటి విద్యార్థినులను వేధించినట్లు సాక్ష్యాలు ఉన్నాయని నగేష్ గుర్తుచేశారు. అప్పుడు పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడం వల్లే నేడు ఒక మైనర్ బాలికపై ఇలాంటి దారుణం జరిగిందని ఆరోపించారు. పోక్సో చట్టం నిబంధనల ప్రకారం వెంటనే న్యాయమూర్తి ఎదుట బాధితురాలి వాంగ్మూలాన్ని నమోదు చేయాలని కోరారు. ?బాధితురాలిపై రివర్స్ కేసులు పెట్టడం ద్వారా ఆమెను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం జరుగుతోందని, ఇది రాజ్యాంగ విలువలకే గొడ్డలి పెట్టు అని ఆయన మండిపడ్డారు. బాధితురాలికి ప్రభుత్వం పూర్తిస్థాయి భద్రత కల్పించాలని, ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని డా. మార్షల్ దుర్గం నగేష్ హెచ్చరించారు.

> **నైతిక బాధ్యత వహించాలి**
>
> “మహిళల రక్షణ గురించి మాట్లాడే కేంద్ర మంత్రులు, తమ స్వంత కుమారులపై ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు మౌనం వహించడం తగదు. కేంద్ర మంత్రి బండి సంజయ్ నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలి.”
>
> – డా. మార్షల్ దుర్గం నగేష్

# వరి మక్కా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మాజీ మంత్రి కొప్పుల

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 13**



జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దొంతాపూర్, మగ్గిడి గ్రామాల్లో మక్క, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి, ధాన్యం కొనుగోలులో ఆలస్యాలు, సంచికీలు, తక్కువ మొత్తం కొనుగోలు వంటి జాప్యాలపై తీవ్రంగా ఆరాతీసారు. ఇక్కడ రైతుల ఆవేదన చూస్తుంటే, ఈ సారి ప్యాడీతో పాటు మొక్కజొన్న పంటలు విరివిగా పండించారని, ప్రభుత్వం ముందస్తుగా కొనుగోలు కేంద్రాలు, గోదాములు ఏర్పాటు చేసి సకాలంలో కొనుగోలు చేయాల్సిన బాధ్యత తీర్చలేదని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో ధాన్యం, మక్కల మొత్తం అంచనా వేయకపోవడం, ముందస్తు చర్యల్లో విఫలమవడం వల్ల రైతులు 15 రోజులుగా బస్తాలు పోసి ఎదురుచూస్తున్నారని, ఒక్క లారీ కూడా సరిగా రాలేదని, క్వింటాల్‌కు 2.5-5 కేజీలు మాత్రమే సంచికీ చేసి కొనుగోలు చేయడం జరుగుతోందని తెలిపారు. కలెక్టర్ ఏర్పాట్లు చేస్తామని చెప్పినా, వేలాది బస్తాలు కేంద్రాల వద్ద ఎందుకు పేలుతున్నాయని, మక్క కేంద్రాల వద్ద వందల బస్తాలు ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం రైతులను శత్రువులాగా భావిస్తోందని, గత కెసిఆర్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి, తడిసిన ధాన్యాలను కూడా కొనుగోలు చేసి సకాలంలో చెల్లింపులు చేసిన చరిత్ర గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గత పద్ధతులు కూడా నడవడం లేదని, రైతులను గాలికి వదిలేసి నష్టాలకు గురిచేస్తోందని ఆరోపించారు. జగిత్యాల జిల్లాకు మంత్రి రాజువు ఉన్నారని, గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి బద్నాం చేసినప్పుడు కల్లాల చుట్టూ తిరిగారని, ఇప్పుడు రైతుల బాధలు వినడం, కేంద్రాలకు వచ్చి చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రైతులు ప్రభుత్వంపై నమ్మకంతో ధాన్యం తెచ్చారు, వర్షాలు కురిస్తే ఏమవుతుందని, ధర్మపురి నియోజకవర్గం నుంచి రాష్ట్రమంతం ఇలా ఉందని, ప్రభుత్వం ఏం చేయాలనుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆఫీసుల్లో కూర్చోవద్దు, ప్యాడీ-మక్క సెంటర్లకు వచ్చి రైతులతో మాట్లాడాలని, తక్షణమే లారీలు, ఏర్పాట్లు చేయాలని బి ఆర్ ఎస్ తరపున డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోలులో అలసత్వం చేస్తే సహించేది లేదు

మంత్రి పొన్నం ప్రభాకర్.

**చిగురుమామిడి మే 13 ప్రజాతీర్పు**



ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అధికారులు సిబ్బంది అలసత్వం చేస్తే సహించేది లేదన్నారు.గన్ని బ్యాగ్స్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం త్వరితగతిన మిల్లులకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసుకుంటూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు.అనంతరం గ్రామంలోని పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశాలను ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రభుత్వం మాట నిలుపుకొని ఇల్లు లేని పేదలకు ఇండ్ల మంజూరు చేస్తుందన్నారు.మొదటి దశ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ చివరి దశలో ఉందన్నారు.జూన్ నెల నుండి రెండవ దశ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రారంభం కాబోతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తొందరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు.స్థానిక నాయకత్వం కూడా వారికి సహకరించాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాలు ఎదురు చూసినా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని,నేడు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు.నియోజకవర్గంలో పేదలకు ప్రతి ఏడాది 3500 ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు.పేద ప్రజలు ఆర్థిక వెసులుబాటు కల్పించుకొని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూళ్ళ రజిత రాజు,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,కరీంనగర్ డిసిసి ఉపాధ్యక్షుడు,గీకు రవీందర్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్,జిల్లా నాయకులు,వార్డు మెంబర్లు,రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రతి గింజ కొనుగోలు చేస్తాం మంత్రి లక్ష్మణ్ కుమార్

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే 13**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రం వద్ద రెండు రోజుల క్రితం జరిగిన లారీ ప్రమాద ఘటనపై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. ప్రమాదంలో రైతులు గాయపడటంతో పాటు అక్కడ నిలిపి ఉంచిన మోటార్ సైకిళ్లు దెబ్బతిన్న విషయం తెలుసుకున్న మంత్రి కొనుగోలు కేంద్రాన్ని స్వయంగా సందర్శించి బాధిత రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను పరిశీలించిన మంత్రి, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వెంటనే మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదంలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతుకు ప్రభుత్వ పరంగా అన్ని విధాల సహాయం అందిస్తామని మంత్రి తెలిపారు. రైతుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ కొనుగోలు కేంద్రాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం : వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్,మే 13(ప్రజా తీర్పు ప్రతినిధి)**



నిర్మల్ జిల్లా కడెం మండలం మొర్రిగూడ లో పోచమ్మ తల్లి పోతరాజు విగ్రహ ప్రతిష్ఠపన మహోత్సవంలో పాల్గొన్న నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు ,రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని, ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తా అన్నారు.ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పీఎం సేతు పథకాన్ని సమర్థంగా అమలు చేయాలి

- ఐటీఐల ఆధునీకరణతో యువతకు ఉపాధి అవకాశాలు
- సింగరేణి, ఎన్టీపీసీ భాగస్వామ్యానికి చర్యలు
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

**(దుర్గం నగేష్ , ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 13:**

పీఎం సేతు (గ్రావీ ారజుఖ) పథకాన్ని పెద్దపల్లి జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. పీఎం సేతు పథకం అమలుపై బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా వెయ్యి ఐటీఐలను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం సేతు పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం కింద 50 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం, 33 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 17 శాతం పరిశ్రమలు భరించే విధంగా ఐటీఐ క్లస్టర్లను ఆధునీకరిస్తారని పేర్కొన్నారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఐటీఐలను అభివృద్ధి చేయడం లక్ష్యమన్నారు. వచ్చే ఐదేళ్లలో పెద్దపల్లి క్లస్టర్ పరిధిలోని ఐటీఐల మౌలిక వసతుల అభివృద్ధి, ఆధునీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.120 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.80 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. అదనంగా పరిశ్రమల భాగస్వామ్యంతో సుమారు రూ.40 కోట్ల వరకు వ్యయం చేసే అవకాశం ఉందన్నారు. తెలంగాణలో హైదరాబాద్, ఓల్డ్ సిటీ, పటాన్‌చెరు, మేడ్చల్, సంగారెడ్డి, పెద్దపల్లి ప్రాంతాలను పీఎం సేతు క్లస్టర్లుగా గుర్తించారని కలెక్టర్ వివరించారు. ఆయా ప్రాంతాల్లో పరిశ్రమల అనుసంధానంతో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. పెద్దపల్లి జిల్లాలో ఈ పథక అమలుకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, ఎన్టీపీసీ లిమిటెడ్ సంస్థలతో భాగస్వామ్యానికి చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. సంబంధిత సంస్థల అధికారులు తమ హెడ్‌ఆఫీసులతో సంప్రదించి అవసరమైన అనుమతులు, నిధుల మంజూరు పొందాలని సూచించారు. ఈ పథకం అమలులో భాగంగా ప్రత్యేక ప్రయోజన వాహకం (స్రాఎ) ఏర్పాటు చేసి నిధుల వినియోగం నిర్వహిస్తామని తెలిపారు. సింగరేణి, ఎన్టీపీసీ సంస్థలు ప్రతి సంవత్సరం సీఎస్ఆర్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాల కింద సుమారు రూ.5 కోట్ల చొప్పున వ్యయం చేసే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమల సహకారంతో స్థానిక యువతకు ఆధునిక నైపుణ్యాలు అందించి సుస్థిర ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. యువత నైపుణ్యాభివృద్ధికి ఐటీఐల ఆధునీకరణ అత్యవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఓ రవీందర్, సింగరేణి ఆర్జీ-1, ఆర్జీ-2, ఆర్జీ-3, ఎన్టీపీసీ సంస్థల అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మానం

**హుస్నాబాద్ మే 13 ప్రజాతీర్పు**

విద్యా వారోత్సవాల్లో భాగంగా మూడవరోజు బుధవారం హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివిన ప్రతిభావంతులైన విద్యార్థులను కళాశాల అధ్యాపక బృందం సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి . అనిల్ కుమార్ మాట్లాడుతూ... గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల విద్యార్థిని చెన్నూరి జ్యోతి జెన్ పాక్ట్ కంపెనీలో గూగుల్ ప్రాసెస్ అక్ట్రిబ్యూషన్లో ఫెవ్ ఐకాన్ గా ఎంపికై ఆకర్షణీయమైన జీతాన్ని పొందడం ద్వారా తమ కళాశాలకు మంచి గుర్తింపును తెచ్చిందని తెలిపారు. డి. హర్షవర్ధిని కళాశాలలో అత్యున్నతమైన మార్కులను పొందడమే కాకుండా అన్ని పోటీలలోనూ ప్రథమ స్థానంలో నిలుస్తున్న ప్రతిభావంతురాలైన విద్యార్థినిగా కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన మరియు ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యార్థులను సన్మానించడం ద్వారా వారి ప్రతిభకు పట్టం కట్టినట్టు అవుతుందని తెలిపారు. నాణ్యమైన విద్య మరియు అధునాతనమైన కంప్యూటర్ ల్యాబ్ కలిగిన తమ కళాశాలను ఎంపిక చేసుకోవడం ద్వారా వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## నిందితుడి రిమాండ్... పెళ్లి పేరుతో మోసం

**హుస్నాబాద్ మే 13 ప్రజాతీర్పు**

ప్రేమ పేరుతో యువతిని నమ్మించి, పెళ్లి చేసుకుంటానని శారీరకంగా లొంగదీసుకుని మోసం చేసిన యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు అక్కన్నపేట ఎస్ఐ ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్కన్నపేట ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం....జనగామ జిల్లా పాలకుర్తి మండలానికి చెందిన ఉస్తేం ప్రవీణ్ (22) అనే యువకుడు, అక్కన్నపేట మండల పరిధిలోని బొడిగెపల్లికి చెందిన ఓ యువతిని ప్రేమ పేరుతో పరిచయం చేసుకున్నాడు. బాధితురాలిని పెళ్లి చేసుకుంటానని గట్టిగా నమ్మించిన నిందితుడు, ఆమెను శారీరకంగా లొంగదీసుకున్నాడు. అయితే, తీరా పెళ్లి విషయం వచ్చేసరికి నిందితుడు ముఖం చాటేసి ఆమెను మోసం చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అక్కన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని బుధవారం అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ ప్రశాంత్ పేర్కొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఇబ్బందులు

- వెదిర కేంద్రంలో వేల బస్తాలు నిల్వ..
- మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆందోళన

**రామడుగు/చొప్పదండి, మే 13 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర, రామడుగు, మల్యాల, బోయినపల్లి, చొప్పదండి మండలాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పేర్కొన్నారు. బుధవారం వెదిర గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో వందలాది గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ ధాన్యం కొనుగోళ్లు నెమ్మదిగా జరుగుతున్నాయని తెలిపారు. వెదిర కేంద్రంలోనే వేల సంఖ్యలో బస్తాలు నిల్వ ఉండిపోయాయని, లారీలు సమయానికి రాకపోవడంతో ధాన్యం తరలింపులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి రైతులు తీవ్ర నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో రైతులకు నష్టం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఒక్కో బస్తాపై మూడు కిలోల వరకు తరుగు తీస్తున్నారని, బీ గ్రేడ్ పేరుతో క్వింటాల్‌కు అదనపు కోతలు విధిస్తున్నారని రైతులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. కొన్నిచోట్ల 7 నుంచి 8 కిలోల వరకు కట్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారని చెప్పారు. లారీలు రావాలంటే ఒక్కో బస్తాకు ఒక రూపాయి ఇవ్వాలని కొందరు డిమాండ్ చేస్తున్నారని, 45 కిలోల బస్తాలు పెడితేనే లారీలు వస్తున్నాయని రైతులు చెబుతున్నారని తెలిపారు. ప్రైవేట్ వ్యాపారులు కూడా మద్దతు ధర కంటే తక్కువ ధరకే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో తక్కువ సమయంలోనే ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేవారని గుర్తు చేసిన ఆయన, ప్రస్తుతం రైతులు రోజుల తరబడి కొనుగోళ్ల కోసం ఎదురు చూడాల్సి వస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలు పరిష్కరించాలని, ధాన్యం తరలింపులకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించండి

విద్యా వారోత్సవాల్లో

మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ మే 13 ప్రజా తీర్పు**



ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యకతను తల్లిదండ్రులు తెలుసుకొని తమ పిల్లలను చేర్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా హుస్నాబాద్ వైశ్య భవన్ లో హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, బెజ్జంకి మండలాల సర్పంచులు, కౌన్సిలర్లతో ఏర్పాటు చేసిన విద్యా వారోత్సవాల్లో ఎడ్యుకేషన్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇంటర్మీడియట్ ప్రభుత్వ బాలురు బాలికల కాలేజీల్లో సాంఘిక సంక్షేమ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల అక్కన్నపేట ట్రైబల్ స్కూల్స్ లలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థి, విద్యార్థినిలను అభినందించి సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ ఉండడం వల్లే కోహెడ మండలం తంగళ్ళపల్లి లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం జరుగుతుందని, హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ తెచ్చామని, ఎలుకతుర్తిలో బాసర ట్రిపుల్ ఐటీ వస్తుందని చెప్పారు. అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించే విధంగా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేట్ కు దీటుగా మౌలిక వసతులు కల్పించామన్నారు. ఇందుకుగాను గ్రామాల్లో ఉండే సర్పంచులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాల్లోకి ప్రైవేటు పాఠశాల బస్సులు రాకుండా చూసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి గ్రామ రూపురేఖలు మార్చాలి అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా బడిబాట కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి తిరిగి పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ప్రభుత్వ పథకాలు కావాలి గాని ప్రభుత్వ విద్య వైద్యం వద్దు అనే విధంగా ప్రజల జీవన విధానం మారిందన్నారు. గ్రామాల్లో బడిని అభివృద్ధి చేసి పిల్లలను చేర్పిస్తే పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. అంతకుముందు మంత్రి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆరెపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందని చెప్పారు. గన్ని బ్యాగ్స్,ధాన్యం సేకరణ కేంద్రాల నుండి మిల్లులకు రవాణా ఇబ్బందులు లేకుండా లారీలు వచ్చే విధంగా అధికారులు అప్రమత్తత వహిస్తూ ఉండాలని ఆదేశించారు. అనంతరం హుస్నాబాద్ లో ఉన్న కొత్తచెరువు అభివృద్ధి పనులను పరిశీలించారు. కట్ట సుందరీకరణ తూము అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కట్ట వెడల్పు పూర్తయితే దశల వారీగా సిసి పనులు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తచెరువు కట్ట లింకు రోడ్డును సిద్దిపేట జాతీయ రహదారి లింకు నుండి హుస్నాబాద్ కరీంనగర్ ఔటర్ రోడ్డు గా ఉపయోగించవచ్చన్నారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారిపద్మ, డి ఈ ఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో రామ్మూర్తి, ఎంఈఓ లు, నాలుగు మండలాల సర్పంచులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020